ANDHRA JYOTI, Vijayawada. Regd No. 375 ★★★ Telephone: 1343.

చందారేట్లు

	వెంటనే చెల్లిస్తే	తరువాత
	రూ. నా.	రూ. నా.
సంవత్సరానికి	28.00	31.00
ఆరు మాసాలకు	14.00	15.50
మూడు మాసాలకు	7.00	7.80
ఒక మాసానికి	2.40	2.65

మేనేజింగ్ డైరెక్టర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

120361

ప్రాసెస్ బ్లాకులు
ఆటోన్, లైన్ బ్లాకులు
సకాలంలో చేయివ్వగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 4 :: సంచిక 27 | విజయవాడ, జులై 27, 1963 శనివారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

తెలంగాణను గనిగడ్డ చేసే పోచంపాడు

గోదావరిపై కొత్త ప్రాజెక్టుకు ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ శంకుస్థాపన

మూడు దశాబ్దాలుగా తాము కంటున్న కల నిజమైనందుకు ప్రజల ఆనందాతిరేకం

పోచంపాడు, జులై 26—

గోదావరి నదిపై పోచంపాడువద్ద 40 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న ఆనకట్టకు ప్రధాని నెహ్రూ నేడు వేలాది ప్రజల హర్షధ్వానాలమధ్య శంకుస్థాపన చేశారు. మూడు దశాబ్దాలుగా కనిన కల నేడు నిజమైంది.

"మానవ సేవకు అంకితమైన నవీన దేవాలయం" అన్న శాసనం గల ఒక శిలాఫలకాన్ని కూడా ఆయన ఈ సందర్భంలో ఆవిష్కరించారు.

పోచంపాడు మొదటి దశవల్ల నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలలోని 5.7 లక్షల ఎకరాల భూమి సాగవుతుంది.

నది గర్భంలో 2550 అడుగుల పొడవుగల రాతి ఆనకట్టగా, నదికి ఇరువైపులా 4-800 అడుగుల పొడవుగల మట్టి ఆనకట్టలను, 70 మైళ్ళ పొడవుగల కాలువను నిర్మిస్తారు.

ఆనకట్ట గరిష్టపుఎత్తు 123 అడుగులుంటుంది.

ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రంలో ఎనిమిది కోట్ల విలువగల 2,40,000 టన్నుల ఆహార ధాన్యాలు అదికంగా ఉత్పత్తి కాగలవు.

ఈ ప్రాజెక్టును నిర్మించాలని చాలా కాలం క్రితమే సంకల్పించినప్పటికి గోదావరి జలాల వినియోగంపై రాష్ట్రాల మధ్య వివాదం సంభవించిన పరిస్థితిలో ఇంతవరకు దానిని చేబట్టడం జరగలేదు.

ప్రస్తుతం 66 శతకోటి ఘనపుటడుగుల నీటిని నిలవ చేయగల దానికి వీలుగా ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. అయితే ఎక్కువ నీరు లభ్యమైన సమయంలో విద్యుత్శక్తి ఉత్పత్తికి ఇరిగేషన్ పౌకర్యాల కల్పనకు హెచ్చు అవకాశాలు వున్నాయి. 70 మైళ్ళ పొడవుగల కాలువవల్ల రెండు లక్షల ఎకరాలు సాగవుతాయి.

ప్రాజెక్టు నిర్మాణంవల్ల తెలంగాణా ప్రాంతములో క్షామదేవతను పూర్తిగా పారద్రోలడం జరుగుతుంది.

ప్రస్తుతం వున్న ఆనకట్టలో ఎట్టి మార్పు చేయకుండానే మున్ముందు విద్యుత్శక్తి ఉత్పత్తి అవకాశాలను తీర్చుకొనవచ్చును.

ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమయిన మూడవ సంవత్సరంలోనే కాలువకు నీటిని వదలవచ్చును కాలవ మట్టం, నది మట్టం ఒకటే అయినందున ఈ విధంగా చేయడానికి వీలవుతుంది.

ఉత్తర సరిహద్దులలో నూతన పరిణామాలు

కెనడా పర్యటన రద్దుచేసుకొని జనరల్ చౌధురి రేపే ఢిల్లీ రాక

రక్షణ మంత్రి బెంగుళూరు కార్యక్రమంలో మార్పు

న్యూఢిల్లీ, జులై 26—

ప్రస్తుతం అమెరికాలో పర్యటిస్తున్న సైనిక ప్రధానాధికారి జనరల్ జె. ఎన్. చౌధురి తన కెనడా సందర్శనను రద్దుచేసుకుని వచ్చే ఆదివారంనాడు ఢిల్లీ తిరిగి వస్తారని ఇక్కడ అనుకొంటున్నారు.

సినో - ఇండియన్ సరిహద్దులలో కొత్త పరిణామాల దృష్ట్యా ముందుగా నిర్ణయించిన కార్యక్రమానికి భిన్నంగా ఆయన ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తున్నది

గత కొద్ది వారాలుగా సరిహద్దులలో చైనా పెద్ద యెత్తున సేనలను కేంద్రీకరిస్తున్నట్లు యిక్కడకు వార్తలు చేరుతున్నాయి.

కెనడా వైమానిక దళాల వేడవి విన్యాసాలను తిలకించడానికి జనరల్ చౌధురి అక్కడకు వెళ్ళవలసివుంది. ఆయన తన అమెరికా పర్యటనను పూర్తి చేసుకొన్నారు.

చవాన్ కార్యక్రమంలో మార్పు

నేడుబెంగుళూరువచ్చినకేంద్రమంత్రిరక్షణ శ్రీ వై. బి. చవాన్ ముందుగా నిర్ణయించిన కార్యక్రమం కంటె ఒక రోజు ముందుగా ఢిల్లీ వెళతారు.

మీరు ఒక రోజు కార్యక్రమాన్ని రద్దు చేసుకొనడానికిగల కారణం ఏమిటని ప్రశ్నించగా "అది అందరకూ తెలిసినదే" అని ఆయన సమాధానమిచ్చారు.

(ఉత్తర సరిహద్దులలో చైనావారి సేనల సమీకరణను ఉద్దేశించి ఆయన ఈ సమాధానమిచ్చారని భావించబడుతున్నది.)

అసలు కార్యక్రమం ప్రకారం శ్రీ చవాన్ జులై 30వ తేదీ ఉదయం బెంగుళూరు నుంచి ఢిల్లీ బయలుదేరవలసి వుంది.

దేశమంతటా అక్టోబర్ మొదటి వారంలో వస్త్రవ్యాపార సంరక్షణ సప్తాహం జరుగుతుందని న్యూఢిల్లీ వార్త.



శ్రీశైలం ప్రాజెక్టు శంకుస్థాపన సందర్భంలో అక్కడ చేరిన జనసందోహాన్ని ఆసక్తితో వీక్షిస్తున్న ప్రధాని నెహ్రూ

ప్రధాని నెహ్రూ పోచంపాడు పయనం

హైదరాబాద్, జులై 26—గోదావరి నదిపై పోచంపాడువద్ద 40 కోట్ల వ్యయంతో నిర్మింప బోతున్న ఆనకట్టకు శంకుస్థాపన చేసే నిమిత్తం ప్రధాని నెహ్రూ నేటి ఉదయం ఇక్కడినుంచి ప్రత్యేక రైలులో నిజామాబాద్ జిల్లాకు వెళ్ళారు.

పోచంపాడులో ఒక బహిరంగ సభలో ప్రసంగించిన తర్వాత శ్రీ నెహ్రూ నేటి రాత్రి 7-30 గంటలకు ఇక్కడకు తిరిగి వస్తారు.

ఉత్సవాలు నికింద్రాబాద్ - మన్మాడ్ మీటర్‌గేజ్ సెక్షన్‌లో వున్నది.

కేంద్ర ప్రభుత్వం బుణాల సేకరణ

పూర్తి అయినట్టు ప్రకటన

బొంబాయి, జులై 26—కేంద్ర ప్రభుత్వం 225 కోట్ల మేరకు కొత్తగా సేకరిస్తున్న రెండు బుణాలు పూర్తిగా వసూలయినందువల్ల నేటి మధ్యాహ్నం సేకరణను నిలిపివేసినట్టు రిజర్వుబ్యాంకు ప్రకటించింది.

మాస్కో సంధి పట్ల హర్షామోదాలు

"అణ్వాస్త్ర పరీక్షల నిషేధంపై పాక్షిక ఒప్పందం ప్రాక్పశ్చిమ సంబంధాలలో ముందడుగు"

దీనిలో చేరడానికి తాము సిద్ధమేనని కెనడా ప్రధాని లెస్టర్ పియర్సన్ ప్రకటన

ప్రయోగాలకైతానుతలపెట్టినకార్యక్రమాన్ని ఫ్రాన్సు విరమించుకొనబోదట

మాస్కో, జులై 26—

ప్రపంచం చిరకాలం నుంచి నిరీక్షిస్తున్న అణ్వస్త్ర పరీక్షల నిషేధం పాక్షిక ఒప్పందంపై నిన్న ఇక్కడ రష్యా, బ్రిటన్, అమెరికా ప్రతినిధులు సంతకాలు చేశారు. ఈ ఒప్పందంపై మంత్రుల స్థాయిలో త్వరలో ఇక్కడ సంతకాలు జరుగుతాయి.

గత పది రోజులుగా జరిగిన ఈ సంప్రతింపులు జయప్రదంగా ముగిసి నందుకు ఈ మూడు రాజ్యాలను అభినందిస్తూ వివిధ దేశాల నుంచి ప్రకటనలు వెలువడినవి.

వచ్చే మంగళవారం నాడు జెనీవాలో ప్రారంభం కానున్న 17 రాజ్యాల నిరాయుధీకరణ సమావేశానికి ఈ పాక్షిక ఒప్పందం నూతనోత్సాహాన్ని ఇవ్వగలదని ప్రతినిధులు ఆశిస్తున్నారు.

ఈ పాక్షిక ఒప్పందంపై అరబ్ రిపబ్లిక్ ప్రతినిధి వ్యాఖ్యానిస్తూ అలీన రాజ్యాలన్నింటి వలెనే తమకు కూడా ఈ ఒప్పందం సంతోషదాయకంగా వున్నదని అన్నారు.

బ్రిటన్‌కు చెందిన సర్ పాల్ మాసన్ ఈ క్రింది విధంగా వ్యాఖ్యానించారు:

"ఇది అత్యంత ప్రధానమైన పరిణామం. జెనీవాలో మేము చేస్తున్న కృషికి ఈ ఒప్పందం తోడ్పడి తీరుతుందని ఆశిస్తున్నాము."

మాస్కో సంభాషణల సారాంశాన్ని వివరిస్తూ ప్రెసిడెంట్ డిగోల్‌కు కెనెడీ, మాక్మిలన్‌లు సందేశాలు పంపినట్టు తెలుస్తున్నది.

బ్రిటన్, అమెరికా, సోవియెట్ యూనియనులు పాక్షిక ఒప్పందంపై సంతకాలు చేసినప్పటికీ ఫ్రాన్సు తన అణు కార్యక్రమాన్ని కొనసాగిస్తుందని డిగోల్ సన్నిహిత వర్గాలవారు ఒక్క రాత్రి పారిస్‌లో వెల్లడించారు

రాకెట్ల, అణ్వాస్త్రాల పరీక్షలు 1870 వరకు ఫ్రాన్సు నిర్వహిస్తుందని ఇక్కడ అనుకుంటున్నారు.

ఈ ఒప్పందంపై ప్రెసిడెంట్ డిగోల్ ఎట్టి వ్యాఖ్యానం చేయబోరని ఆ వర్గాలవారు చెప్పారు. ఈ ఒప్పందంతో సహకరించవలసిందిగా ఆయనను కోరిన పక్షంలో "సహకరించబోను" అని ఆయన జవాబు చెప్పవచ్చునని కూడా ఆ వర్గాలవారు వెల్లడించారు

ప్రాక్పశ్చిమ రాజ్యాలమధ్య ఉద్రిక్తతను సడలించడానికి ఎట్టి కార్య తీసుకొన్నా ఫ్రెంచి ప్రభుత్వం హర్షించగలదట. అదే సమయంలో అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై పాక్షికంగానైనా పూర్తిగానైనా తదితరే ఒప్పందాన్ని నిరాయుధీకరణ ఒప్పందంగా పరిగణించ రాదన్నదే ఫ్రెంచి ప్రభుత్వ వైఖరి అని ఆ వర్గాలవారు తెలియజేశారు

సంపూర్ణ నిరాయుధీకరణ ఒప్పందం కుదరనంతకాలం అణ్వాస్త్రాలను సమకూర్చుకొనా లన్నదే తమ ప్రభుత్వ విధానమని ఫ్రెంచి విదేశాంగ మంత్రి కోల్ ది మూర్విల్ అన్న నేషనల్ అసెంబ్లీ విదేశాంగ వ్యవహారాల ఉపసంఘం సమావేశంలో చెప్పినట్టు తెలుస్తున్నది.

అంతర్జాతీయ పర్యవేక్షణకింద సంపూర్ణ నిరాయుధీకరణ ఒప్పందాన్ని సాధ్యమైనంతత్వరలో సాధించాలన్న లక్ష్యంతో మూడు అగ్రరాజ్యాలు ఈ పాక్షిక ఒప్పందాన్ని దూరాలోచించాయి.

అణ్వాస్త్రాల వ్యాప్తిని, పరీక్షలను తమ ఆధీనంలో వున్న ప్రాంతంలో జరపకుండా

[మిగతా 2 వ పేజీలో]

తూర్పు పాకిస్తాన్ పోలీసుల దురంతం

డాక్టర్ మజుందార్ కేసులో అప్పీలుకు ఢిల్లీ యోచన

కలకత్తా, జులై 26—ఈ సంవత్సరాంతంలో తూర్పు పాకిస్తాన్ రైఫిల్ దళం సభ్యులు తమ ప్రాంతంలోకి అక్రమంగా తీసికొని వెళ్ళిన డాక్టర్ కె. పి. మజుందార్ కేసు విషయంలో అప్పీల్‌చేసే విషయమై ఇండియా ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

డాక్టర్ మజుందార్‌కు పాకిస్తాన్‌లో నాలుగేళ్ళ కఠిన జైలు శిక్షను విధించారు.

పశ్చిమ బెంగాల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రతిపక్ష సభ్యుడు ప్రతిపాదించిన "కాల్ అటెన్షన్" నోటీసుకు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ సమాధానమిస్తూ, ఢాకాలో వి భారత డౌత్య ప్రతినిధి కార్యాలయం వారికి ఈ కేసు వివరాలను తెలియజేశారని, డాక్టర్ మజుందారను అవహరించడంలో పాకిస్తాన్ పోలీసులకు తోడ్పడినారన్న నాదియా జిల్లా వాసులు కొందరిపై రాష్ట్రప్రభుత్వం తగు చర్యలను తీసికొంటున్నదని వెల్లడించారు.

యుగోస్లావియాలో ఘోరమైన భూకంపం

1000 మందిపైగా మరణించినట్టు వార్త

బెల్‌గ్రేడ్, జులై 26—

మాసిడోనియాలోని స్కోప్లేజ్ నగరంలో నేటి తెల్లవారుఝామున సంభవించిన భూకంపంలో వెయ్యి మందికిపైగా మరణించారని యుగోస్లావియా వార్తాసంస్థ తెలియజేసింది.

స్కోప్లేజ్‌లోని ఒక హోటల్ పూర్తిగా ధ్వంసమైనదని వార్తలు వచ్చాయి. నది వెంబడివున్న ఇళ్ళు కూలిపోయినవి.

బెల్‌గ్రేడ్ నుంచి గ్రీస్ సరిహద్దుకు వెళ్ళే ప్రధానమైన రోడ్డుపైవున్న ఈ నగర జనాభా 20 వేలు. ఇది యాత్రాస్థలంగా పేరు గాంచినది. మాసిడోనియా రాజధాని అయిన ఈ నగరాన్ని అదునాతనంగా రూపొందించారు

ఆ నగరంతో టెలిఫోన్ సంబంధాలు తెగిపోయినవని, అక్కడ టెలిఫోన్ ఎక్స్ఛేంజి ధ్వంసమైపోవడమన్నది నేటి ఉదయం బెల్‌గ్రేడ్ రేడియో ప్రసారం చేసింది.

తమకు సహాయం అందజేయవలసిందిగా పొరుగు పట్టణాలను కోరడం జరిగిందని పబ్లిక్‌కు బోషధాల వరహా అత్యవసరమని ఆ రేడియో పేర్కొన్నది

ఈ భూకంపంవల్ల కొన్ని వేలమంది చనిపోవడమో, గాయపడడమో జరిగి వుండవచ్చునని అనధికార వార్తలవల్ల తెలుస్తున్నది.

కర్నూలు రైల్వే స్టేషన్‌లో తనకు స్వాగతం చెప్పవచ్చిన బాలికలతో ముచ్చటలాడుతున్న ప్రధాని నెహ్రూ

ఆహ్వానము

28-7-63 ఆదివారం ఉభయ గోదావరి జిల్లాల పత్రిక సంఘముల పత్రికల మహాసభ రాజమండ్రి దేవతవారి భవనములో ఫెడరేషన్ ఆఫ్ తూర్పు గోదావరి జిల్లా ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఆధ్వర్యమున సేల్స్‌టాక్స్ విషయంలో జరుగును. ఎల్లరు విచ్చేయ ప్రార్థితులు.

రాజమండ్రి.
25-7-63.

దేవత రామమోహనరావు,
ప్రెసిడెంట్.

1963 జూలై 27 శనివారం
శ్రీశోభకృతునామసంవత్సర
శ్రావణ శుద్ధ సప్తమి
వర్జ్యం: తె॥ 5-34
దుర్ముహూర్త: ఉ॥ 8-26
వర్జ్యం: మ॥ 3-21 నుంచి 5-08 వరకు

1963 జూలై 28 ఆదివారం
శ్రీశోభకృతునామసంవత్సర
శ్రావణ శుద్ధ అష్టమి
అష్టమి: పూర్తి
చిత్త: ఉ॥ 9-10
వర్జ్యం: మ॥ 3-27 నుంచి 5-15 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

మాస్కో ఒప్పందం

అణ్వాస్త్ర పరీక్షల నిషేధంపై మాస్కోలో ఒప్పందం కుదిరిందన్న వార్త సర్వ మానవాళికి హర్షదాయకమైంది. కేవలం అణ్వాస్త్ర పరీక్షలు ఇకపై జరగబోవనే కాదు; వాతావరణం ఇకపై అణు ధూళితో విషపూరితం కాబోదనే కాదు; ఏ దృష్టితో చూసినా ఈ ఒప్పందం సంతోషించదగిందే.

రెండు సైనిక కూటాలకు నాయకత్వం వహించి పరస్పరానుమానాలతో, భయంతో, శత్రుత్వంతో వ్యవహరిస్తున్న రెండు అగ్ర రాజ్యాల వైఖరిలో పెద్ద మార్పు వచ్చిందని ఈ ఒప్పందం సూచిస్తున్నది. వాటి మధ్య సహకారం అధికం కాగల దని, ప్రపన్న యుద్ధ తీవ్రత ఇకపై క్రమంగా పడగలదని ఆశలు పెంచుకొనడాని కది దోహదం చేస్తుంది.

ఈ సమస్యపై ఎన్నేళ్ళుగానో, ఎన్నిసార్లో చర్చలు జరిగినా అవి సఫలం కాకపోవడానికి ఇటు అమెరికాలో సైనికాధికారులనుంచి, అటు కమ్యూనిస్టు కూటంలో అతివాదుల నుంచి వచ్చిన ఒత్తిడులుకూడా ఒక కారణం. ఈ ఒత్తిడులను త్రోసి రాజని ఉభయ దేశాలు ఒప్పందానికి రావడం సామాన్యమైన విషయం కాదు. ఇందుకు ప్రత్యేకించి ప్రెసిడెంట్ కెనెడీ, ప్రధాని కృశ్చెవ్‌లను అభినందించాలి.

నాటో, వార్సా కూటాల మధ్య నిర్యుద్ధ సంధి జరగాలని ప్రధాని కృశ్చెవ్ ఇటీవల తమ తూర్పు జర్మన్ పర్యటనలో సూచించారు. ఇదివరలో కృశ్చెవ్ చేసిన సూచన లన్నిటికి వలెనే దీనికి కూడా పాశ్చాత్య రాజ్యాలు తమ వైముఖ్యాన్ని ముందే వ్యక్తం చేశాయి. కృశ్చెవ్ సూచన కేవలం ప్రచారాని కుద్దేశించినదిగా కొట్టివేయ దగింది కాదు. నిర్యుద్ధ సంధికి ప్రాన్సు, పశ్చిమ జర్మనీలను ఒప్పించడం అమెరికాకు కష్ట సాధ్యమే కావచ్చు. అయితే, ప్రపంచంలో ఉద్రిక్తతలను తొలగించడానికి, యుద్ధ ప్రమాదాన్ని దూరం చేయడానికి అట్టి సంధి జరగవలసిన అవసరత ఎంతైనా వుంది. ఇందుకు అవసరమైతే కెనెడీ, కృశ్చెవ్‌లు సమావేశం కావడంకూడా అభిలషణీయం.

మాస్కోతో మూడు రాజ్యాల మధ్య నిన్న కుదిరిన ఒప్పందం పాక్షికమైనదే. రోదసిలో, వాతావరణంలో, భూమిపై, సముద్రంలో జరిగే అణ్వాస్త్ర పరీక్షలకే అది పరిమితమైంది. భూగర్భంలో పరీక్షలనది నిషేధించడం లేదు. భూకంపాలకు, భూగర్భ పరీక్షలకు తేడా కనుగొనడం సాధ్యం కాదని, కనుక ఏడాదికి ఏడుసార్లు నిర్ణీత స్థలాలలో తనిఖీ జరగడం అవసరమని అమెరికా వాదిస్తున్నది. కాని, ఏటికం అణ్వాస్త్ర పరీక్షలు జరిగినా కనుగొనగల సాదనా లున్నాయని, కనుక తనిఖీ అవసరం లేదని రష్యా భావిస్తున్నది. ఇది శాస్త్రవేత్తలు తేల్చవలసిన వివాదమైనా, దానివల్ల ఒనగూడగల రాజకీయ ప్రయోజనాల దృష్ట్యా, మానవాళి ఆరోగ్య రక్షణ దృష్ట్యా భూగర్భ పరీక్షలను సయితం నిషేధిస్తూ అగ్ర రాజ్యాలు ఒప్పందానికి రావడం అవసరం.

నిన్నటి ఒడంబడిక ఇండియాకు ప్రత్యేకించి హర్షకారణమైంది. అణ్వస్త్రాల పోటీని వారించవలసిన ఆవశ్యకతను గురించి, అగ్ర రాజ్యాల మధ్య సమాధానం కుదరవలసిన అవసరం గురించి ఇండియా మొదటినుంచి, బహుశా ఇతర దేశాలకంటె ముందునుంచి, ఉద్ఘోషిస్తున్నది. కొన్ని సందర్భాలలో ఇండియా శాంతి వైఖరిని అగ్ర రాజ్యాలు అపార్థం చేసుకొనడంకూడా జరిగింది. అయినా, ఇండియా ఎన్నడు తన విశ్వాసాన్ని కోల్పోలేదు. అగ్ర రాజ్యాల మధ్య సామరస్యానికి, ప్రపంచ శాంతికి అనేక విధాలుగా కృషి చేస్తూనే వచ్చింది. కనుక ఒడంబడిక ఒక విధంగా ఇండియా వైఖరికి విజయమనే చెప్పాలి.

అంతేకాదు; మనతో నిష్కారణ వైరానికి తలపడిన చైనా వైఖరికి అపజయం కూడా. మాస్కో ఒప్పందానికి హర్షించనివా రెవరైనా వుంటే వారిలో మొదటగా పేర్కొనదగిన వారు చైనీస్ నాయకులే. సామ్రాజ్యవాద దేశాలతో కమ్యూనిస్టు రాజ్యాలకు సహజీవనం అసాధ్యమని వారి నమ్మిక. వారితో శత్రుత్వానికైనా సిద్ధపడి, నేటి ప్రపంచంలో సహజీవనం తప్ప మార్గాంతరం లేదన్న తన సిద్ధాంతాన్ని ప్రధాని కృశ్చెవ్ నెగ్గించుకొన్నారు. చైనా మూర్ఖ విధానాలకు ఇంతకంటె చెంపపెట్టు, చెప్పుదెబ్బ వేరొకటి వుండదు. మాస్కో ఒప్పందం వల్ల ఒనగూడిన ప్రయోజనాలలో ఇది గమనించ దగినది.

ఢిల్లీ-మాస్కోల మధ్య సన్నిహితత్వం సాధన

శ్రీమతి ఇందిరా గాంధి కృషికి ఫర్త్సేవా ప్రశంస

న్యూఢిల్లీ, జులై 26— సోవియెట్ సాంస్కృతిక వ్యవహారాల మంత్రి మదామ్ ఫర్త్సేవా మొన్న మాస్కోలో శ్రీమతి ఇందిరా గాంధి గౌరవార్థం నిచ్చిన విందు సందర్భంగా ఇక్కడకు అందిన వార్తలు తెలియజేస్తున్నవి.

ఇండియా, రష్యాలను సన్నిహితం చేయడంలో శ్రీమతి ఇందిరా గాంధి ప్రముఖ పాత్ర వహిస్తున్నదని మదామ్ ఫర్త్సేవా అన్నారు.

శ్రీమతి ఇందిరా గాంధి మాట్లాడుతూ, గత రెండేండ్ల కాలంలోను సోవియెట్ యూనియన్‌లో అద్భుతమైన పురోగతి జరిగినదని చెప్పారు.

నానాటికి అభివృద్ధిచెందుతున్న ఇండియా రష్యాల మైత్రి శాంతి పరిరక్షణకు తోడ్పడగలదని ఆమె అన్నారు

వాతావరణం

మద్రాసు, జులై 26 — 25 వ తేదీ వరకు వాతావరణ సూచన:

ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలలో స్థానికంగా జల్లులు మోస్తరుగా ఒకటో రెండో వర్షములు, ఉరుములతో జల్లులు గాలి వీచవచ్చును.

కేరళ మంత్రులపై అవినీతి ఆరోపణలు

అవసరమయితే కోర్టుకు వెళ్ళగలమని కమ్యూనిస్టు నాయకుని ప్రకటన

త్రిచూరు, జులై 26—కేరళ ముఖ్యమంత్రిపై వచ్చిన అవినీతి ఆరోపణలపై దర్యాప్తు జరిపే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ "అంతరంగిక సమస్యగా చేయకూడదని కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గ సమితి సభ్యులు శ్రీ ఎం. ఎన్. గోవిందన్ నాయర్ నిన్న ఇక్కడ జరిగిన సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

రాజధానిలో జరుగుతున్న సంప్రదింపులు వరకు దృష్ట్యా కాంగ్రెస్ నాయకులు ఈ సమస్యను "కుటుంబ వ్యవహారం"గా పరిగణించి, దీనిని విరమించాలని యత్నిస్తున్నట్లు తెలుస్తున్నదని ఆయన అన్నారు.

"కేరళ ప్రజలు మిన్నకుండ తోచడం లేదు. అవసరమయిన పక్షంలో మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలను కోర్టుకు తీసుకువెళ్ళడానికి సంసిద్ధంగా వుంటారు" అని ఆయన అన్నారు.

దేశంలో పెట్రోల్ పరిశ్రమాభివృద్ధికి ఎంతో కృషి చేసిన శ్రీ కె. డి. మాలవీయను, కాంగ్రెస్ ఎన్నికల నిర్వహణకు నిధులను తీసుకున్నారనే ఆరోపణపై రాజీనామా ఇవ్వవలసినదిగా కోరారని, ఇదివరకాస్వామ్య సంప్రదాయంగా హర్షించారని శ్రీ గోవిందన్ నాయర్ పేర్కొన్నారు.

కేరళ మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలు మరింత తీవ్ర స్వభావం కలవని, కాంగ్రెస్ పక్ష ఈ విషయం దర్యాప్తు జరపాలని కోరిన, ఈ సమస్యను విరమించాలని నిర్ణయించినట్లు తెలుస్తున్నదని, ఇది అత్యంత అసమంజసమని ఆయన అన్నారు

కార్మికుల ప్రభుత్వ భీమా పథకం నిర్వహణ గురించి పరిశీలన జరపడానికి ఇండియా ప్రభుత్వం ఏర్పాటు చేసిన త్రిపాక్షిక సంఘం ప్రథమ సమావేశం జులై 28వ తేదీన జరుగుతుందని న్యూ ఢిల్లీ వార్త.

పోర్చుగల్‌కు అల్టిమేటం

ఇవ్వాలని భద్రతా సంఘాన్ని ఆఫ్రో - ఆసియన్ సభ్యులు కోరగలరట

ఐక్యరాజ్యసమితి, జులై 26— పోర్చుగల్ మూడు నెలలలోగా తన వలస తత్వం విధానాన్ని మార్చుకోవాలని. వలస రాజ్యలకు స్వయం నిర్ణయాధికారం, స్వాతంత్ర్యం ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని. లేదా దానిపై ఆంక్షలు విధించి, సాక్ష్యమయితే ఐక్యరాజ్యసమితి సభ్యత్వాన్ని తొలగించగలమని కూడా తెలుపుతూ దానికి అల్టిమేటం ఇవ్వవలసిందిగా భద్రతా సంఘాన్ని ఆఫ్రో-ఆసియన్ రాజ్యాల ప్రతినిధులు కోరగలరని భావించబడుతున్నది

పదిరూపాయల నోట్లు

త్వరలో కొత్తని జారీ

కలకత్తా, జులై 26—రిజర్వ్ బ్యాంకి వారు త్వరలో కొత్త పది రూపాయల నోట్లు జారీచేస్తారని నేడిక్కడ అనధికారపూర్వకంగా ప్రకటించబడింది.

ఈ కొత్త నోట్లు డిజైన్ ప్రస్తుతంవున్న నోట్లలాగుండే వుంటుంది. అయితే, వీటికి నెంబర్ వుండే ప్రదేశంలో "బి" అక్షరం వుంటుంది.

రక్షణ మంత్రి శ్రీ చవాన్ బెంగుళూరు పయనం

న్యూఢిల్లీ జులై 26— రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేటి ఉదయం ఇక్కడి నుంచి బయలుదేరి బెంగుళూరు వెళ్ళారు.

ఆయన బెంగుళూరులో నాలుగు రోజులు వుండి, అక్కడ వున్న వివిధ రక్షణ సంస్థలను సందర్శిస్తారు.

పాటియాలా దొంగ ఆయుధాలకేసు నందు న్యాయంలో ఇంతవరకు 40 రివాల్వర్లను స్వాధీనం చేసినట్లు తెలియవచ్చింది.

మనిలా శిఖరాగ్ర సభ

ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ కోరితే తాను తప్పక హాజరు కాగలనని మలయా ప్రధాని ప్రకటన

ప్రస్తుత పరిస్థితిలో చర్చలు నిష్ప్రయోజనమని ఇండొనీసియా విదేశాంగ మంత్రి సుబాంద్రియో వివరణ

కౌలాలంపూర్, జులై 26—

ఇండొనీసియా ప్రతికూలోద్యమాన్ని ప్రారంభించినప్పటికీ, ప్రెసిడెంట్ సుకార్నో అనిశ్చిత వైఖరిని ప్రదర్శిస్తున్నప్పటికీ ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ మెక్‌సాగల్ కోరినపక్షంలో తాను మనిలా శిఖరాగ్ర సభకు హాజరుకాగలనని మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహ్మాన్ నిన్న రాత్రి ఇక్కడ ప్రకటించారు.

మలేసియా సమస్యపై జరిగిన చర్చలో పాల్గొన్న తర్వాత ఆయన లండన్ నుంచి తిరిగి రాగానే పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ప్రెసిడెంట్ మెక్‌సాగల్ నుంచి ఆహ్వానం వస్తే తాను మనిలా వెళ్ళడానికి సిద్ధమేనని తెలిపారు.

ఇండొనీసియా నాయకుని కలుసుకొనడానికి సంసిద్ధతను వ్యక్తపరుస్తూ లండన్‌లోని రాయబారి ద్వారా తాను పంపిన లేఖకు ప్రెసిడెంట్ సుకార్నో నుంచి ఇంతవరకు సమాధానం రాలేదని మలయా ప్రధాని చెప్పారు

ప్రెసిడెంట్ మెక్‌సాగల్ కొత్త ప్రతిపాదన

మనిలా, జులై 26— జులై 30 వతేదీన ప్రారంభం కానున్న మనిలా శిఖరాగ్ర సభను ఆగస్టు మూడవతేదీ వరకు పొడిగించాలని ఫిలిప్పీన్స్ ప్రెసిడెంట్ శ్రీ మెక్‌సాగల్ ప్రతిపాదించారు. ఆయన ఈ కొత్త ప్రతిపాదనను నిన్న ఇండొనీసియా ప్రెసిడెంట్ సుకార్నోకు, మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహ్మాన్‌కు పంపారు.

అదిలో అనుకొన్న కార్యక్రమం ప్రకారం ఈ శిఖరాగ్ర సభ ఆగస్టు రెండవ తేదీన పూర్తి కావలసి వున్నది

ఫిలిప్పీన్స్ విదేశాంగ శాఖ ఉపమంత్రి శ్రీ పౌల్ డార్ లోపెజ్ మాట్లాడుతూ, శిఖరాగ్ర సభ సన్నాహాలు కొనసాగుతున్నవని ఇండొనీసియా, మలయా ప్రభుత్వాలకు తెలియజేశామనీ, కొలంబో పూర్‌లలోని తమ రాయబారులకు ఆదేశించినట్టు వెల్లడించారు.

డాక్టర్ సుబాంద్రియో ప్రకటన

జకర్తా, జులై 26—ఇండొనీసియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో నిన్న మాట్లాడుతూ, ఆగస్టు 31 వ తేదీ నాటికి మలేసియా సమాఖ్య నిర్మాణం కాయమని భావిస్తున్నప్పుడు ఆ సమస్యపై చర్చలు జరపకపోవడం నిష్ప్రయోజనమని ప్రకటించారు.

ప్రెసిడెంట్ సుకార్నోతో ఒక గంటసేపు చర్చలు జరిపిన తర్వాత మాట్లాడుతూ డాక్టర్ సుబాంద్రియో ఈ విషయాన్ని తెలియజేశారు.

కొలంబో పునరాలోచన

కొలంబో, జులై 26—కిందటిసారి జరిగిన కామన్‌వెల్త్ ప్రధానుల సమావేశంలో మలేసియా సమాఖ్య నిర్మాణ ప్రతిపాదనను సింహళ బృందపరచి వప్పటికీ, ఈ సమస్య గురించి ప్రభుత్వం ఇప్పుడు పునరాలోచన జరుపుతున్నట్టు తెలియవచ్చింది.

ఈ సమస్య విషయంలో ఇటీవల సంభవించిన పరిణామాల దృష్ట్యా సింహళ ప్రభుత్వం పునరాలోచన జరుపుతున్నట్టు నిన్న ఇక్కడ అభిజ్ఞవర్గాలు తెలియజేశాయి.

మహారాష్ట్రీ అనే ఢిల్లీలో ప్రజా సోషలిస్టు పార్టీ రామన్న సమావేశంలో ప్రభుత్వంపై అణ్వాస్త్ర తీర్మానాన్ని ప్రతిపాదించడానికి నిశ్చయించినట్టు బొంబాయి వార్త.

శ్రీమతి కృశ్చెవ్

భారత జాతీయ ప్రదర్శనం సందర్శన

మాస్కో, జులై 26—సోవియెట్ ప్రధాని సతీమణి శ్రీమతి నీనా కృశ్చెవ్ నిన్న భారత జాతీయ ప్రదర్శనను రెండుగంటలకుపైగా తిలకించారు. ప్రదర్శనశాల బాగున్నదని, అది తపకెంతో నచ్చినదని ఆమె అన్నారు.

శ్రీమతి కృశ్చెవ్ వెంట శ్రీమతి ఇందిరా గాంధి కూడా వచ్చారు.

భారతీయ వస్త్రాలతో తయారు చేసిన భారతీయ పాశ్చాత్య దుస్తులను ప్రదర్శించే ఫేషన్ పెరేడ్‌కు వారు హాజరయ్యారు.

శ్రీ బి. గోపాలరెడ్డి

న్యూఢిల్లీ, జులై 26—కేంద్ర రేడియో సమాచార శాఖ మంత్రి డాక్టర్ బి. గోపాల రెడ్డి ఆగస్టు ఒకటవ తేదీన జపాన్ వెళ్ళే విమానంలో కలకత్తా వెడతారు. అక్కడ నుంచి నాలుగవ తేదీకి వారు టోకియో వెళతారు అయిదవ తేదీన హైదరాబాద్ మీదుగా ఇక్కడకు తిరిగి వస్తారు.

అణ్వాస్త్ర పరీక్షల నిషేధంపై ఒడంబడిక

[1 వ పేజీ తరువాయి]

పరిరక్షించడానికి అంగీకరించిన దేశాలన్నీ ఈ ఒప్పందంపై సంతకాలు చేయవచ్చునని బ్రిటన్, రష్యా, అమెరికాలు తమ సంయుక్త ప్రకటనలో పేర్కొన్నవి.

భూగర్భ పరీక్షలను కూడా నిషేధించడానికి సంప్రదింపులు కొనసాగించాలని మాస్కో చర్చలలో సార్గొన్న మూడు రాజ్యాల ప్రతినిధులు నిశ్చయించుకొన్నారని సయుక్త ప్రకటన పేర్కొన్నది.

ఈ ఒప్పందంలోని అంశాలు తమ శాంతి ప్రయోజనాలకు భంగకరంగా వున్నవని భావించిన పక్షంలో అసాధారణ పరిస్థితులలో మూడు మాసాల ముందుగా నోటీస్ ఇవ్వడం ద్వారా ఈ ఒప్పందంపై సంతకం చేసిన దేశం ఉపసంహరించుకొనవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

మెకారిటీ సభ్యులు కోరిన పక్షంగా ఈ ఒప్పందాన్ని భవరించవచ్చునని, దీనిపై సంతకాలు చేసిన రాజ్యాలలో మూడవ వంతు దేశాలు కోరిన పక్షంలో ఈ రాజ్యాల మహాసభను ఏర్పాటు చేయవచ్చునని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

"శాంతి స్థాపన కృషిలో ముందడుగు"

అణ్వాస్త్ర పరీక్షల నిషేధం విషయంలో పాక్షిక ఒప్పందం కుదరడం అంతర్జాతీయ ఉద్రిక్తత సడలింపుకు, శాంతి స్థాపనకు జరుగుతున్న కృషిలో ప్రధానమైన ముందడుగు అని మాస్కో రేడియో వర్ణించింది

ఈ ఒప్పందంలో కెనడా చేరగలదట

మూడు రాజ్యాల మధ్య కుదిరిన ఈ పాక్షిక ఒప్పందంలో అవకాశం వచ్చినప్పుడు కెనడా కూడా చేరగలదని ప్రధాని లెస్టర్ పియర్సన్ నిన్న కెనడా కామన్స్ సభలో ప్రకటించారు.

అణ్వాస్త్ర పరీక్షల నిషేధంపై పూర్తి ఒప్పందం కుదిరినప్పటికీ నిరాయుధీకరణ ఒప్పందం జరగడంలో ఇది ఒక భాగం మాత్రమే కాగలదని, విభేదాల శాంతియుత పరిష్కారానికి సమగ్రమైన ఒప్పందం కుదిరవలసి వున్నదని ఆయన అన్నారు

ఈ లక్ష్య సాధనకు ఓర్పుతో సుదీర్ఘ కాలం కృషిచేయడం అవసరమని ఈ ఒప్పందం కుదిరినందువల్ల ఏర్పడిన స్నేహపూర్వక వాతావరణంవల్ల సంపూర్ణ నిరాయుధీకరణపై శీఘ్రమే సులభంగా ఒప్పందంకుదరగలదని ఆశించరాదని పియర్సన్ చెప్పారు

ప్రధాని అభిప్రాయాలో తాను పరిపూర్ణుడనని ప్రతి పక్ష నాయకుడు డిఫెన్‌బేకర్ చెబుతూ మాస్కో ఒప్పందంలో ఫ్రాన్సు కూడా చేరగలదన్న ఆశాభావం వెలిబుచ్చారు.

వాటికన్ వర్గాల హర్షం

అణ్వాస్త్ర పరీక్షల నిషేధం విషయంలో మాస్కోలో కుదిరిన పాక్షిక ఒప్పందం పట్ల వాటికన్ వర్గాల వారు హర్షం వెలిబుచ్చారు

"మహత్తరమైన విజయాన్ని సాధించడానికి ఇది నాంది కాగలదు"

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ ఈ పాక్షిక ఒప్పందాన్ని గురించి కామన్స్ సభలో వివరిస్తూ ఇది అత్యంత ప్రధానమైనదని ఈ ఒప్పందం ఇంతకంటె మహత్తరమైన విజయాలను సాధించడానికి నాంది కాగలదని అన్నారు.

అంతర్జాతీయ ఉద్రిక్తతనుపడలించడానికి జరుగుతున్న కృషిలో ఈ పాక్షిక ఒప్పందం గణనీయమైనదని కూడా ఆయన ఉద్ఘాటించారు

ఇతర అంశాలను గురించి చర్చలు జరపడానికి ఆంగ్లో - అమెరికన్ ప్రతినిధులు మాస్కోలోనే వుండగలరా అని ప్రశ్నించగా శనివారం నాడు స్వదేశాలకు చేరాలన్నదే హారిమన్, లార్డ్ హెయిల్‌షామ్‌ల ఉద్దేశమని భావిస్తున్నట్టు మాక్మిలన్ సమాధానమిచ్చారు

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"వారు రేపు కూడా చర్చలు జరపగలరనుకోలేను. నా నమ్మకం ప్రకారం త్వరలో అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్, బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హోంలు మాస్కో వెడతారని నేను భావిస్తున్నాను. అప్పుడు మరికొన్ని అంశాలపై సంభాషణలు జరిపే అవకాశం వుంటుంది

"మనము సాధించాలనుకొన్నదంతా ఇప్పుడే సాధించలేనందుకు విరుత్సాహపడవలసిన అవసరంలేదు. దానికి యెక్కువ వ్యవధి అవసరం"

జామన్స్ సభలో మాక్మిలన్ ప్రకటన చేసినప్పుడు సభ్యులు సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు

మాస్కో అణ్వాస్త్ర పరీక్షల నిషేధం ఒప్పందాన్ని గురించి తాను, ప్రెసిడెంట్ కెనెడీ, ప్రెసిడెంట్ డిగాల్‌కు వ్యక్తిగత సందేశాలు పంపామని ఆయన తెలియజేశారు

మాస్కో సంప్రదింపుల అభివృద్ధిని గురించి అమెరికా, బ్రిటన్‌లు ఉత్తర అట్లాంటిక్ రక్షణ కూటంలోని దేశాలకు తెలియజేశాయని మాక్మిలన్ అన్నారు.

"సుహృద్భావ వాతావరణం ఏర్పడడానికి ఇది మొదటిమెట్టు"

అంతర్జాతీయంగా సుహృద్భావ వాతావరణం ఏర్పడడానికి ఈ పాక్షిక ఒప్పందం మొదటి మెట్టు అని సమితి ప్రధాన కార్యదర్శి ఊ థాంట్ వర్ణించినట్టు సమితి ప్రతినిధి ఒకరు నిన్న న్యూయార్క్‌లో చెప్పారు.

ఈ ఒప్పందంపై మంతనాల స్థాయిలో సంతకాలు జరుగుతాయని, మూడు రాజ్యాలు దాన్ని సాధ్యమైనంత త్వరలో ధ్రువీకరించగలవని ఊ థాంట్ ఆశిస్తున్నారని కూడా ఆ ప్రతినిధి చెప్పారు.

ఈ పాక్షిక ఒప్పందం ఊ థాంట్‌కు తీవ్ర సంతృప్తి ఏమీ కలిగించినప్పటికీ, అంతర్జాతీయ సంస్థ అధినేతగా దీని పై వ్యాఖ్యానించలేక పోతున్నారని, ఒప్పందంపై సంతకాలు జరగేవరకు ఆయన బహిరంగ ప్రకటన చేయబోరని ఆ ప్రతినిధి వివరించారు.

సెనెట్ కమిటీలో హారిమన్ ప్రసంగం

మాస్కో ఒప్పందాన్నిగురించి అమెరికా హారిమన్ నిన్న సోమవారంనాడు అమెరికా సెనేట్ విదేశాంగ వ్యవహారాల ఉపసంఘ సమావేశంలో వివరించ గలరని కిస్సింజర్ వాషింగ్టన్‌లో అధికారిత్వ ప్రతినిధి అమెరికా, బ్రిటన్, రష్యాల సర్వులను గురించి అధికారంవారు అయిన ప్రెసిడెంట్ కెనెడీకి వివరిస్తారని కూడా ఆ ప్రకటనలో తెలియజేశారు.

ఆర్థర్‌లాల్ ఆశాభావం

అణ్వాస్త్ర పరీక్షల నిషేధం విషయంలో మాస్కోలో మూడు అగ్రరాజ్యాల మధ్య కుదిరిన పాక్షిక ఒప్పందం "ఒక ముందడుగు" అని 17 రాజ్యాల నిరాయుధీకరణ సభలో ఇండియా ప్రతినిధి ఆర్థర్ లాల్ నిన్న జెనీవాలో పేర్కొన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"అన్ని రకాల పరీక్షలకు వెంటనే స్వస్తి చెప్పడానికి అగ్రరాజ్యాలు సత్వర చర్యలు తీసుకొనకపోవడం దురదృష్టకరం. ఏమైనప్పటికీ ఈ పాక్షిక ఒప్పందం ప్రాక్పశ్చిమ రాజ్యాలమధ్య అనేక ఒప్పందాలకు దారితీయగలదని నేను ఆశిస్తున్నాను."

లార్డ్ హోం హర్షం

ప్రాక్పశ్చిమ రాజ్యాల సంబంధాలలో ఈ పాక్షిక ఒప్పందం చరిత్రాత్మకమైన సంఘటన అని బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్ హోం నిన్న లండన్‌లో పేర్కొన్నారు.

1955 జెనీవా సదస్సు శాంతి సంది జరిగిన తర్వాత పశ్చిమ రాజ్యాలు రష్యాతో తడుత్పులొప్ప గలిగిన నిర్దిష్టమైన ఒప్పందం ఇదేనని ఆయన చెప్పారు.

ఈ ఒప్పందంపై సంతకం చేయడానికి తాను త్వరలో మాస్కో వెళ్ళగలనని, అయితే ఇకా తేదీ నిర్ణయం జరుగలేదని లార్డ్ హోం చెప్పారు.

ఈ ఒప్పందం సోవియెట్ యూనియన్‌తో ఇతర సమస్యలపై చర్చలు జరపడానికి తోడ్పడగలదని ఆయన అన్నారు.

ఇటలీ విదేశాంగ మంత్రివ్యాఖ్య

మాస్కోలో సంతకాలు జరిగిన ఈ పాక్షిక ఒప్పందం ప్రపంచ శాంతి నిస్థితి కొనసాగుతున్న కృషిలో పురోభివృద్ధి జరగగలదన్న ఆశలను ధ్రువీకరిస్తున్నదని ఇటలీ విదేశాంగ మంత్రి అల్డో మోరో నిన్న రోమ్‌లో వ్యాఖ్యానించారు.

అగ్రరాజ్యాలకు ఇండియా అభినందనలు

అణ్వాస్త్ర పరీక్షల నిషేధంపై పాక్షిక ఒప్పందం కుదిరినందుకు బ్రిటన్, అమెరికా, రష్యాలను ఇండియా అభినందిస్తున్నదని భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ నిన్న ప్రాగ్‌లో చెప్పారు. శాంతి స్థాపనకు, మొత్తం మానవాళి శ్రేయస్సుకు తోడ్పడే నిమిత్తం మరికొన్ని చర్యలు తీసుకొనడానికి ఈ ఒప్పందం తోడ్పడగలదని ఇండియా ఆశిస్తున్నదని ఆయన అన్నారు.

అణ్వాస్త్రాలను ధ్వంసం చేయడానికి, పూర్తి నిరాయుధీకరణకు అణ్వాస్త్ర పరీక్షల నిషేధం తొలిమెట్టుకాగలదని ఇండియా ఎల్లప్పుడూ వాదిస్తున్నదని ఆయన అన్నారు.

బ్రిటిష్ ప్రధాని మాక్మిలన్, అమెరికా ప్రెసిడెంట్ కెనెడీలు పంపిన సందేశాలు డిగోల్‌కు అందినట్టు పారిస్‌లో అభిజ్ఞ వర్గాలవారు వెల్లడించారు.

పారిస్‌లోని అమెరికా, బ్రిటిష్ దౌత్యోద్యోగులు ఈ సందేశాలను డిగోల్‌కి అందజేశారని ఆ వర్గాలవారు పేర్కొన్నారు.

డిగోల్ ప్రస్తుతం పారిస్‌లో లేరు. మాస్కో వ్యవహారాల సాంకేతాన్ని గురించి కెనెడీ మాక్మిలన్‌లు తమ సందేశాలలో డిగోల్‌కు వివరించారని ఆ వర్గాలవారు పేర్కొన్నారు

రాజాజీ హర్షం

అణ్వాస్త్ర పరీక్షల నిషేధం విషయంలో పాక్షిక ఒప్పందం కుదిరినందుకు హర్షం వెలిబుచ్చుతూ స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ సి. రాజగోపాలాచారి నేడు మద్రాసులో ఒక ప్రకటన చేశారు

ఈ ఒప్పందాన్ని కుదుర్చుకొనడంద్వారా కెనెడీ, కృశ్చేవ్‌లు మహోన్నత స్థాయిని అందుకొన్నారని ఆయన కొనియాడారు.

పరస్పర అవగాహనలో ఇది నూతన అధ్యాయానికి నాంది అని ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు.

చైనా నిశిత విమర్శ

టోక్యోలో జపాన్ ట్రేడ్ యూనియన్ మహాసభలో చైనా ప్రతినిధి మాట్లాడుతూ అణ్వాస్త్ర పరీక్షల నిషేధంపై మాస్కోలో జరుగుతున్న చర్చలను తీవ్రంగా విమర్శించారు

అణ్వాస్త్రాలను, అణ్వాస్త్రాల ఉత్పత్తిని పూర్తిగా నిషేధించడానికి అవకాశం లేని ఎట్టి ఒప్పందమైనా ప్రజలను వంచించడానికి ఉద్దేశించినట్టి మాత్రమే కాగలదని చైనా ప్రతినిధి చావోహా చియంగ్ పేర్కొన్నారు

ఐక్యరాజ్యసమితిలో దౌత్యవర్గాల హర్షం

మాస్కోలో మూడు అగ్రరాజ్యాల మధ్య కుదిరిన ఒప్పందంపట్ల ఐక్యరాజ్యసమితిలోని దౌత్యవర్గాల వారు హర్షం వెలిబుచ్చారు. ఈ పాక్షిక ఒప్పందం అణు రక్షాణ అణ్వాస్త్ర పరీక్షల నిషేధానికి మాత్రమే కాగలదని సంపూర్ణ నిరాయుధీకరణకు, ప్రాక్పశ్చిమ రాజ్యాల మధ్య నిర్యుద్ధ యుద్ధ సమస్యల పరిష్కారానికి దారి తీయగలదని ఆ వర్గాల వారు వ్యాఖ్యానించారు

అణ్వాస్త్ర రాజ్యాలపై దీర్ఘకాలంగా వత్తిడి తెస్తూ వస్తున్న ప్రతిష్ఠ ఫలితంగా పరిమితమైన ఈ ఒప్పందం కుదిరిందని ఆ వర్గాలవారు పేర్కొన్నారు.

ఈ తరువాతి, రాన్నున్న తరంవారికి హాని కలిగించే అణ్వాస్త్ర పరీక్షలను నిషేధించాన్న అభిప్రాయం అణ్వస్త్రేతర రాజ్యాల అభిప్రాయాలను మొత్తమ్మీద సంతృప్తిపరచి నెప్పటికీ సజ్జ్ఞప్తి తేలదని ఈ సందర్భంలో ఈ వర్గాలవారు పేర్కొంటున్నారు

తొలివార్తలు 4 వ పేజీలో

జనభా పెరుగుదల దృష్ట్యా అంగబలం సద్వినియోగం

న్యూఢిల్లీలో పరిశోధనసంస్థ భవనానికి శంకుస్థాపనచేస్తూ లాల్‌బహదూర్ వివరణ

న్యూఢిల్లీ, జులై 26—

అనునిత్యం పెరుగుతున్న జనాభా దృష్ట్యా ప్రతి పౌరునికి పరిపూర్ణ జీవితావకాశాలు కల్పించ సంకల్పించిన సోషలిస్టు సమాజం సంస్థాపన లక్ష్యం దృష్ట్యా, అంగబలం సద్వినియోగ పరచుకొనే సమస్యకు ప్రత్యేక ప్రాధాన్యం వున్నదని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి పేర్కొన్నారు.

కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, అంగబల వినియోగ పరిశోధన సంస్థ భవనానికి ఇక్కడ శంకుస్థాపన చేస్తూ పై విధంగా పేర్కొన్నారు.

అంగబల వినియోగంపై జరుగుతున్న పరిశోధనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం యిస్తున్నదని, ఈ పరిశోధన ఫలితాలు ఇండియాలో ప్రజాస్వామిక బద్ధమైన

పార్లమెంటు ముందు స్వర్ణకారుల ప్రదర్శనలు

వచ్చేనెలలో ప్రారంభించాలని నిర్ణయం

కలకత్తా, జూలై 26—

స్వర్ణకారుల కోర్కెలను అంగీకరించని పక్షంలో ఆగస్టు 19 లేదా 21 వ తేదీనుంచి పార్లమెంటు ఉభయ సభల ముందు సుదీర్ఘకాలం సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించగలమని అఖిల భారతీయ స్వర్ణకారుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ అనిల్ బాసు నిన్న ఇక్కడ ప్రకటించారు.

బెంగాల్ రాష్ట్రశాఖ ఈ ఉద్యమాన్ని నిన్న ప్రారంభించిందని, ఇతర రాష్ట్రశాఖలు కూడా ఆగస్టు ఒకటవ తేదీన ప్రదర్శనలను నిర్వహించగలవని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

అప్పటికీ తమ కోర్కెలను ఆమోదించని పక్షంతో ఉద్యమం తదుపరి దశను అందుకుంటుందని, దానిని మొత్తం రాజకీయ పక్షాలు, కేంద్ర ట్రేడ్ యూనియన్ సంస్థలు, ఇతర ప్రజాసంస్థల మహాసభ వచ్చేనెల 17 వ తేదీన న్యూఢిల్లీలో జరగగలదని, దాని కార్యక్రమాన్ని ఆ మహాసభలో రూపొందించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

రెండువేలకు పైగా స్వర్ణకారులు ఊరేగింపుగా రాష్ట్ర శాసనసభకు నిన్న వెళ్ళారు

ప్రత్యామ్నాయ ఉద్యోగాలు చూపించాలి లేదా బంగారం కంట్రోల్ నిబంధనలను ఉపసంహరించాలని వారు కోరుతున్నారు

రాజభవన్ దక్షిణద్వారం వద్ద 144 వ సెక్షన్ విధించిన ప్రాంతంలో పోలీసులు 35 మంది స్వర్ణకారులను అరెస్టు చేశారు. విశేష ఉత్తర్వులను ఉల్లంఘించిన కారణంగా ఈ అరెస్టులు జరిగినవి.

అఖిల భారతీయ స్వర్ణకారుల సంఘం ఆదేశాల మేరకు బంగారు స్వర్ణశిల్పి సమితి వారు ఈ ప్రదర్శనను ఏర్పాటు చేశారు ఆగస్టు తొమ్మిదవ తేదీవరకు వీరు తమ ప్రదర్శనలను ప్రతి రోజు జరుపుతారు బెంగాల్‌లోని జిల్లా కేంద్రాలలోను, ఇతర ప్రాంతాలలోనుకూడా ప్రదర్శనలు జరుగుతాయి.

పునరావాసం కల్పించవలసినదిగా అభ్యర్థిస్తూ వారు ముఖ్యమంత్రి శ్రీ పి. సి సేనకు ఒక మెమొరాండం సమర్పించారు.

మైసూర్ ప్రభుత్వ సహాయ పథకం

బెంగుళూరు, జూలై 26—లఘు పరిశ్రమలు ప్రారంభించడానికి స్వర్ణకారులకు లభించే సదుపాయాలను గురించి నిన్న మైసూరు ప్రభుత్వం ప్రకటించింది

పరిశ్రమల సహాయ చట్టం మేరకు పారిశ్రామికవేత్తలకు, కుటీర పరిశ్రమల కార్మికులకు సాధారణంగా సహాయం లభిస్తుంది. కుటీర పరిశ్రమల కార్మికులు పరిశ్రమలు నెలకొల్పడానికి రెండు వేల రూపాయలు సహాయం లభిస్తుంది. ఈ చట్టం క్రింద లభించే సహాయాన్ని నిరుద్యోగులైన స్వర్ణకారులు వినియోగించుకోవచ్చునని ప్రభుత్వం ప్రకటించింది.

శ్రీ మనుభాయ్ షా న్యూఢిల్లీ పునరాగమనం

న్యూఢిల్లీ, జూలై 26 — అంతర్జాతీయ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ మనుభాయ్ షా భారత పారిశ్రామిక ప్రదర్శన ప్రారంభోత్సవంలో పాల్గొన్న తర్వాత మాస్కో నుంచి తిరిగి ఇక్కడికి వచ్చారు.

శ్రీ మనుభాయ్ షా పాలం విమానాశ్రయములో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ భారత విదేశ వాణ్యాభివృద్ధికి ఈ ప్రదర్శనం తోడ్పడగలదని తెలిపారు.

ఈ ప్రదర్శనానికి ప్రారంభోత్సవం జరిపిన సోవియెట్ ప్రధాని కృశ్చెవ్ మాస్కోలో ఇంతవరకు నిర్వహించిన విదేశ ప్రదర్శనాలలో ఇది ఉత్తమమైనదని అభివర్ణించారు కూడా శ్రీ షా తెలిపారు.

పండిట్ డి. గోపాలాచార్యులవారి

జీవామృతం

దేహపుష్టికి, ఆరోగ్యమునకు

ఆయుర్వేదాశ్రమం ప్రైవేటు లిమిటెడ్ మదరాసు-17

వర్గీకృత ప్రకటనలు

ఉద్యోగములు

ఒక ఆర్. సి. ఎ. "400" మెగ్నటిక్ రికార్డర్ (18 ఎం.ఎం.) బాక్సెర్, రెండు పెట్టెలలో మరియు విడి భాగాలు. ట్రాన్స్ ఫార్మర్ మొదలగు పూర్తి పరికరాలతో సహా అమ్మకమునకు సిద్ధముగా వున్నది. వివరాలు విచారించి తెలుసుకొనగలరు.

కార్యదర్శి,
అక్కినేని నాగేశ్వరరావు కళాశాల,
గుడివాడ, కృష్ణా జిల్లా.

ఒకటి, రెండు తరగతుల ఉద్యోగాలు

అభ్యర్థుల నియామకంలో క్రమబద్ధమైన పద్ధతి అనుసరించాలని సూచన

న్యూఢిల్లీ, జూలై 26—ఒకటి, రెండు తరగతుల ఉద్యోగాల విషయంలో పోటీ పరీక్షల ద్వారా అభ్యర్థులను పరస్పరి ఎన్నిక చేసే క్రమబద్ధమైన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించాలని కేంద్ర హోం మంత్రిత్వశాఖ సూచించినట్టు తెలుస్తున్నది

రాష్ట్రాలు తమ స్థానిక పరిస్థితిని గురించి అధ్యయనము సమీక్ష జరుపుతుండాలని, పర్తమాన, భవిష్యత్తు కాలాలలో కావలసిన ఉద్యోగాలను గురించి క్రమ పద్ధతిని అంచనాలు వేయాలని కూడా హోం శాఖ తెలియజేసింది.

ప్లానింగ్ కమిషన్ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారి పరిపాలన సర్వీసుల విషయంలో చేసిన సిఫారసులకు అనుగుణంగా ఈ సూచనలు చేయబడినట్టు తెలుస్తున్నది.

పెక్కు రాష్ట్రాలలో మొదటి తరగతి ఉద్యోగాలకు సరైన నియామకం జరుగుతుంటగా లేదని శ్రీ కృష్ణమాచారి తన నివేదికలో పేర్కొన్నారు

శ్రీమతి ఇందిరా గాంధి మొన్న 23 వ తేదీన రష్యా పర్యటనకు వెడుతున్న సందర్భంలో పాలం విమానాశ్రయం వద్ద రష్యా రాయబార కార్యాలయోద్యోగులు ఆమెకు వీడ్కోలు చెబుతున్న దృశ్యం

రాష్ట్రపతికి అపూర్వ శిల్పం సమర్పణ

శ్రీ ఘులాం జీలానిచే

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 26— ప్రముఖ శిల్పి శ్రీ ఘులాం జీలాని నిన్న ఇక్కడ లోలారం రాష్ట్రపతి నిలయంలో రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్‌ను కలుసుకొని ఒక మమ్మూర్తుల అపూర్వ శిల్పాన్ని రక్షణ నిధికి సమర్పించారు.

ఆ శిల్పం భార్య సైనికులైన తన భర్తకు వీడ్కోలు ఇస్తున్నట్టు, వారి కుమారుడు ప్రార్థన చేస్తున్నట్టు చేయబడింది. 15 అంగుళాల ఎత్తుగల ఈ శిల్పం ఎంతగానో ఉత్తేజపరుస్తున్నది.

శ్రీ జీలాని ఆంధ్రప్రదేశ్‌లో ప్రముఖ శిల్పి.

త్రిపుర మొదటి అసెంబ్లీ సమావేశం ప్రారంభం

24 మంది సభ్యులచే ప్రమాణ స్వీకారం

అగర్తలా, జూలై 26—

త్రిపుర ప్రథమ అసెంబ్లీ సమావేశానికి నిన్న ప్రారంభోత్సవం జరిగింది. ఎనిమిది మంది కమ్యూనిస్టు సభ్యులతప్ప మిగిలిన వారందరూ ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, అసెంబ్లీలో సీనియర్ సభ్యుడు అయిన శ్రీ ఉమేష్ లాల్ సింగ్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఎనిమిదిమంది కమ్యూనిస్టు సభ్యులు ఇండియా రక్షణ చట్టంక్రింద జైలులో వుండడం వల్ల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కాలేదు.

త్రిపుర అసెంబ్లీలో మొత్తం 32 మంది సభ్యులు వున్నారు వీరిలో 18 కాంగ్రెస్ సభ్యులు, 12 మంది కమ్యూనిస్టు సభ్యులు, ఇద్దరు నామినేట్ చేయబడినవారు.

శ్రీ ఉమేష్‌లాల్ సింగ్ అసెంబ్లీ ప్రారంభోత్సవం సమయంలో ప్రసంగిస్తూ, నేటి నుంచి సభ్యులందరిపై హెచ్చు బాధ్యతలు కలవని, త్రిపుర పునర్నిర్మాణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం శాసన సభ్యుల విద్యుక్త ధర్మమని చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ సచీంద్రలాల్ సింగ్ మాట్లాడుతూ, ఇన్నాటి రోజు త్రిపురకు పర్వదినమని అన్నారు.

సభ్యుల దరూ తొలినాటి సమావేశానికి హాజరు కాకపోవడం తనకు విచారంగా వుందని, జైలులో వున్న మిత్రులు విడుదలయి పర్యవసాన తర్వాత తమతో సహకరించగలరని తాను ఆశిస్తున్నానని ఆయన చెప్పారు

కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ అమోఘ్ దేవ్ బర్మన్ ప్రసంగిస్తూ త్రిపుర అసెంబ్లీ ఏర్పాటుకు తమ పార్టీ విశేషంగా కృషి చేసినదని అన్నారు

తెలంగాణాలో గీత పారిశ్రామికుల సహకార సంఘాలు

హైదరాబాద్, జూలై 26— తెలంగాణా ప్రాంతంలో మిగిలిన గ్రామాలలోకూడా గీత పారిశ్రామికుల సహకార సంఘాలను ఏర్పాటు చేయడానికి తగు ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా అభ్యర్థిస్తూ ఆంధ్ర ప్రదేశ్ గీత పారిశ్రామికుల సహకార సమాఖ్య వారు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి ఒక మెమొరాండం సమర్పించారు

ఇంకా 2 500 గ్రామాలలో సహకార సంఘాలు ఏర్పాటు చేయవలసి వున్నదని ఆ మెమొరాండంలో పేర్కొన్నారు.

గీత పారిశ్రామికుల సహకార సంఘాలకు లోగడ ఇచ్చిన లైసెన్సులను తిరిగి మంజూరు చేయాలని అభ్యర్థించారు.

పరిశ్రమల ఉత్పత్తి అవసరాలకు అప్పులు

బ్యాంకులకు రిజర్వ్‌బ్యాంకిగవర్నర్ సూచన

బొంబాయి, జూలై 26—

కొన్ని భారీ పరిశ్రమల విస్తరణ నిమిత్తం పరిశ్రమలు నిర్వహణ పెట్టుబడి సమకూర్చడం విషయంలోను, బ్యాంకులు సంయుక్తంగా అప్పులను యిచ్చే పద్ధతిని పరిశీలించాలని, ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి పొందుతున్న కొద్దీ, ఈ అప్పులు సమకూర్చవలసిన ఆవశ్యకత హెచ్చగలదని, రిజర్వు బ్యాంకి గవర్నర్ శ్రీ పి. సి. భట్టాచార్య నిన్న ఇక్కడ సూచించారు.

"బొంబాయి బ్యాంకర్స్" మేళాలు చేసిన విందులో ఆయన ప్రసంగిస్తూ, అప్పులను సమకూర్చు కార్యక్రమంలో బ్యాంకులు పాల్గొనడం లేదా సహకరించడం అనేది కొన్ని బ్యాంకులపై ప్రస్తుతం వున్న భారం తగ్గించేందుకు సహాయ పడగలదని, ఆయా బ్యాంకులచే అప్పులు మంజూరు చేయడం విషయంలో కొన్ని పరిమితులు కూడా మేర్పడగలవని ఆయన వివరించారు.

ఈ విషయంలో లోగడ కొంత అనుభవం సంపాదించడం జరిగినదని, ఉత్పత్తి అవసరాలకు పెద్ద ఎత్తున బ్యాంకులు అప్పు సమకూర్చడం విషయంలో ఈ విధమైన సహకారం ఎంతో సహాయకారి కాగలదని ఆయన అన్నారు.

ఉత్పత్తి అవసరాలకు అప్పులను మంజూరు చేయడానికి వివిధ నూతన మార్గాలను బ్యాంకులు అన్వేషించాలని ఈ విషయంలో రిజర్వుబ్యాంకి అన్ని విధాల సహాయం అందజేయగలదని ఆయన హామీ నిచ్చారు.

బ్యాంకర్స్ జాగ్రత్తగా వ్యవహరించే శ్రేణికి చెందినవారని ఇతరుల సొమ్ముపై ఆజమాయిషీ నెరపు విషయంలో ఆ దృక్పథం అవసరమని. అయితే మారుతున్న పరిస్థితులలో మార్పులకు అనుగుణంగా వ్యవహరించకుండా వుండకూడదని భారతీయ బ్యాంకర్స్ పారిశ్రామిక రంగానికి అప్పులు యివ్వడంలో నూతన మార్గాలను, పద్ధతులను అవలంబించడంలో దూరదృష్టిని, వ్యాపార పరిధిని ప్రదర్శించాలని ఆయన పేర్కొన్నారు.

ప్రాథమిక సూత్రాలను విడనాడకుండా మరింత ఉదార స్వరూపాన్ని ప్రదర్శించాలని ఆయన సూచించారు.

బ్యాంకులు పాటించవలసిన పద్ధతులను మరింతగా అభివృద్ధి పరచుకోవలసిన ఆవశ్యకత విషయం ఆయన ప్రస్తావించి, సామాన్య మానవుని బ్యాంకులు ఆకర్షించాలని, అలాగే అప్పు డప్పుడు బ్యాంకు తులను కూడ తమ పైపుకు వళ్ళుచుకోవలసిన ఆవశ్యకత వున్నదని ఇటువంటి అన్ని స్థాయిలలోను - మేనేజర్ మొదలు గుమాస్తా వరకు సిబ్బందిలో కొంత మేరకు మార్పులు రావాలని అన్నారు.

ఉద్యోగులకు శిక్షణ యివ్వడంతో ఈ మేరకు కొంత అభివృద్ధి జరిగినందుకు ఆయన తన హర్షం ప్రకటించారు.

బ్యాంకులు అప్పులను మంజూరు చేయడంలో రిజర్వు బ్యాంకి పర్యవేక్షణను ఆయన ప్రస్తావించి, ఈ మేరకు పర్యవేక్షణలో మరింతగా అప్పులు యివ్వడం జరగవచ్చునని, అయితే దాని ప్రభావం దీర్ఘకాలికంగా దరలు మున్నగు వాటిపైన అభివృద్ధి కృషిపైన పుండగలదని ఆయన అన్నారు.

అప్పుల మంజూరు చేయడంపై కొంత నిర్బంధం విధించడం జరిగినదని ఆయన అన్నారు.

శ్రీ వేముల కూర్మయ్య స్వర్ణోత్సవాలు

నిర్వహణ సంఘం అధ్యక్షులుగా మంత్రి శ్రీ అప్పారావు ఎన్నిక

హైదరాబాద్, జూలై 26—మాజీమంత్రి, హరిజన నాయకులు శ్రీ వేముల కూర్మయ్య స్వర్ణోత్సవాల నిర్వహణ సంఘం ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ఆధ్యక్షతన మొన్న ఇక్కడ జరిగింది.

స్వర్ణోత్సవాల నిర్వహణకు అవసరమయిన నిధులను సేకరించాలని నిర్ణయించారు హైదరాబాద్‌లో "శ్రీ వేముల కూర్మయ్య భవనం" అనే పేరుతో ఒక భవనం నిర్మించాలని సంకల్పించారు. ప్రజోపయోగానికోసం ఈ భవనాన్ని వినియోగించాలని తీర్మానించారు.

స్వర్ణోత్సవాల సంఘం అధ్యక్షులుగా మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఎన్నికయారు. ఇతర సభ్యులను నియమించే అధికారం శ్రీ ఎం. ఆర్. అప్పారావుకు ఇస్తూ తీర్మానించారు.

కాంగ్రెస్ సంస్థద్వారా వివిధ రంగాలలోముఖ్యంగా హరిజనోద్ధరణకు శ్రీ కూర్మయ్య చేసిన కృషిని శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రకటించారు.

"కైరాన్‌కు సచార్ సలహా శోచనీయం"

41 మంది పంజాబ్ ఎం.ఎల్.ఎ.ల ప్రకటన

చండీఘర్, జూలై 26—

శ్రీ రామ్‌పియారాపై జరిగిన అత్యాచారాన్ని గురించి నిష్పాక్షికమైన దర్యాప్తు జరగడానికి వీలుగా పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ రాజీనామా ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి శ్రీ భీమసేన్‌సచార్ అకస్మాత్తుగా ఆశ్చర్యం కలిగే విధంగా దురదృష్టకరమైన ప్రకటన చేయడం శోచనీయమని 41 మంది కాంగ్రెస్ శాసన సభ్యులు ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రంతో రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టాలని శ్రీ సచార్ సూచించకపోయి వుండినయిన తాము భావిస్తున్నామని, ఈ సూచనకో తాము ఏ మాత్రం ఏకీభవించలేమని వారు తెలియజేశారు.

శ్రీ సచార్ ప్రచారపు లేఖలు అశ్చర్యంతో తాము పూర్తిగా చదివామని. అశేష చిరునామాదారులకి చేరక ముందే పత్రికలలో ప్రచురితమైనవని వారు అన్నారు.

స్థానిక వ్యవహారాలపై బహిరంగ అభిప్రాయాన్ని వెలిబుచ్చే హక్కు శాసన సభకు ఎన్నికయిన ప్రతినిధులకు మాత్రమే వుండగా తాము భావిస్తున్నామని, చిరునామాదారులు అనుమతియిస్తూ పొందకుండా ముందుగానే లేఖను పత్రికలలో ప్రచురించే హక్కు శాసన సభ్యుడు గాని వ్యక్తికి లేదని కూడా తాము అభిప్రాయ పడుతున్నామని వారు వివరించారు.

శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్‌కు అస్వస్థత

అమృతసర్, జూలై 26 — పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్‌సింగ్ కైరాన్ తన స్వగ్రామమైన కైరాన్‌లో నెమ్మదిగా పిటమిన్ ఇంజక్షన్‌ను చేయించుకొనగా అకస్మాత్తుగా అయోమయం విస్తరించినదని, ఆయన పుత్రుడు శ్రీ గురిందర్‌సింగ్ కైరాన్ నిన్న ఇక్కడ తెలియజేశారు.

శ్రీ కైరాన్‌ను వెంటనే అమృతసర్ తీసికొనివచ్చి 15 నిముషాలపాటు అక్సిజన్‌ను యిచ్చారు.

శ్రీ కైరాన్ చాలా బలహీనంగా వున్నారని, అయితే పరిస్థితి సంతృప్తికరంగా వున్నదని వైద్యులు అన్నారు.

తెలంగాణాలో మిగులు నిధులు

ప్రాంతీయ సంఘం నిర్ణయాలకు పార్లమెంట్ సభ్యుల సమర్థన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 26—తెలంగాణ ప్రాంతానికి చెందిన పార్లమెంట్ సభ్యుల సమావేశం 24వ తేదీన ఆక్కడ లాసన సభ హాలులో జరిగినట్టు తెలుస్తున్నది. తెలంగాణ మిగులు నిధులను అదనపు అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించాలని తెలంగాణ ప్రాంతీయ సంఘం అభిప్రాయాన్ని ఆమోదించారు.

రాష్ట్ర బడ్జెట్‌లో తెలంగాణ వార్షిక రెవెన్యూనుంచి వచ్చేమిగులును ఆ ప్రాంతంలోని అభివృద్ధి పథకాలకు వెచ్చించాలని కూడా సమావేశంలో అభిప్రాయ పడినట్లు తెలుస్తున్నది. తెలంగాణకు చెందిన ఉద్యోగుల సమస్యలనుకూడా చర్చించారు. జాతీయ రహదారుల అభివృద్ధి, జాతీయ రైల్వే స్టేషన్ అభివృద్ధి గురించి చర్చించారు.

తెలంగాణ ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు ఈ సమావేశాన్ని ఏర్పాటుచేశారు ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ టి. హయగ్రీవాచారి, అభివృద్ధి ఉప సంఘం సభ్యుడు శ్రీ పి. నరసారెడ్డి ప్రాంతీయ సంఘం సమస్యలు వివరించారు ఈ సమావేశానికి హాజరయిన పార్లమెంట్ సభ్యులలో డాక్టర్ బి. రామకృష్ణారావు, రావు రామేశ్వరరావు, శ్రీయుతులు అన్వర్ అలీఖాన్, హరిశ్చంద్ర హెడా, ఎన్. నరోత్తమరెడ్డి, బాదర్ అలీ మీర్జా ప్రభృతులు వున్నారు.

హైదరాబాద్ పాలిటెక్నిక్‌లో సీట్ల పెంపుదల

రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 26—రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడి పాలిటెక్నిక్ మొదటి సంవత్సరం కోర్సులో సీట్లను 120 నుంచి 150 కి పెంచివేసి.

అదనంగా ఎన్నిక చేయబడిన 30 మంది విద్యార్థుల జాబితాను ప్రిన్సిపాల్ కాలేజీ నోటీస్ బోర్డుపై ప్రకటించారు. లోగడ దరఖాస్తుచేసిన విద్యార్థులు జాబితా చూసుకొని ప్రవేశింపవచ్చును. జీతం చెల్లించడానికి గడువు 30 వ తేదీవరకు వున్నది.

ఈ ఏడాది హైదరాబాద్ పాలిటెక్నిక్ పరిధిలో బాగున్నందుకు సాంకేతిక విద్యా శాఖ డైరెక్టర్ ప్రిన్సిపాల్‌ను అభినందించారు.

హైదరాబాద్‌లో పాలనస్థయిస్థితి

స్పెషల్ ఆఫీసర్ ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 26— ఇక్కడ పర్యాయ మూలంగా పాలనేకరణ దాంపెన్నిన్నదని పాలనస్థయి పథకం స్పెషల్ ఆఫీసర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రస్తుత పరిస్థితి మెడగు పడేవరకు జంటనగరాలలోని వినియోగదారులకు అవసరమైనన్ని పాలు సప్లయి చేయడం సాధ్యపడదని అయన తెలియజేశారు.

అమెరికాపై క్యూబా ప్రతీకార చర్య

హవానాలోని రాయబారి కార్యాలయ భవనం స్వాధీనం

హవానా, జూలై 26— అమెరికాలోని క్యూబన్ ఆస్తులను స్తంభింపజేసినందుకు ప్రతీకార చర్యగా ఇక్కడ వున్న అమెరికా రాయబారి కార్యాలయ భవనాన్ని జాతీయం చేస్తూ క్యూబా ప్రభుత్వం ఉత్తర్వు చేసింది.

అమెరికాలోని క్యూబన్ ఆస్తులను స్తంభింపజేయడమంటే స్వాధీనం చేసికొనడమేనని క్యూబా ఆరోపించింది.

రుష్యేంద్రుల డాక్టరుగారి రాక!

మా డాక్టరుగారగు వైద్యశ్రీ

గ్రంథే రఘురామ గుప్తగారు

ఈ క్రింద వివరింపబడిన ప్రకారము పర్యటించెదరు

కడప, తిరుపతి, నెల్లూరు, విజయవాడ, రాజమండ్రి, అనకాపల్లి, వాల్తేరు, బరంపురం, హనుమకొండ, హైదరాబాదు, ఆదవాని, బళ్లారి, అనంతపురం, బెంగుళూరులకు రాక !!!

1-8-63 గురువారం ఉదయము ఉ. 8 గం. నుండి సా. 4 గం. వరకు
ఆడిటర్‌బంగళా ప్రక్కన, ఉడ్‌ల్యాండ్ హోటల్‌లో. 1/28, స్టేషన్ రోడ్డు. కడప

2-8-63 శుక్రవారము ఉ. 8 గం. నుండి సా. 4 గం. వరకు
డాక్టర్ ఆర్. గోపినాథ్‌గారి యింటిలో. 28, గంగూంద్ర మంటపం వీధి. (మార్కెట్ ఎదుటగ) తిరుపతి.

3-8-63 శనివారము పగలు 1 గంట నుండి 4-8-63 ఆదివారము పగలు 11 గంటల వరకు
గోకుల బృందావన్ హోటల్, నెల్లూరు.

5-8-63 సోమవారము ఉ. 8 గం. నుండి 6-8-63 మంగళవారం పగలు 12 గం. వరకు
రూమ్ నెం. 8, మోడరన్ హిందూ హోటల్, పార్కు-రోడ్, విజయవాడ-1.

7-8-63 బుధవారం ఉ. 8 గం. నుండి సా. 5 గం. వరకు
హనుమాన్ టాకీస్, రాజమండ్రి.

10-8-63 శనివారము ఉ. 8 గం. నుండి సా. 5 గం. వరకు
"రోజా క్వార్టర్సు", అల్లిపురం జంక్షన్, వాల్తేరు.

11-8-63 ఆదివారము పగ 1 గం. నుండి సా. 5 గం. వరకు
జి.వి.వి. పెట్టిగారి సత్రం, రైల్వేస్టేషన్‌వద్ద. బరంపురం (ఒరిస్సా).

13-8-63 మంగళవారం ఉ. 9 గం. నుండి సా. 5 గం. వరకు
యూనిట్ లాడ్జింగ్, (బస్సుస్టాండులో) హనుమకొండ.

14-8-63 బుధవారము పగలు 2 గం. నుండి 15-8-63 గురువారం ప. 12 గం. వరకు
రూమ్ నెం. 17, శంకర్‌షేర్ హోటల్, అప్‌జల్‌గంజ్, గౌలిగూడ తమన్ వద్ద హైదరాబాదు.

17-8-63 శుక్రవారము ప. 12 గం. నుండి. సా. 5 గం. వరకు
కేరళ కేఫ్ లాడ్జింగ్, ఆదవాని.

18-8-63 శనివారము ఉ. 10 గం. నుండి సా. 5 గం వరకు
రూం. నెం. 14. గార్డన్ హోటల్, ఆదవాని బస్ స్టాండువద్ద. కర్నూలు-2.

19-8-63 సోమవారము ఉ. 8 గం. నుండి సా 5 గం. వరకు
శాంతివిహార్ రిఫ్రెషింగ్ రూమ్స్. అనంతపురం.

21-8-63 బుధవారము ఉ. 8 గం. నుండి సా. 6 గం. వరకు
రూం. నెం. 27, తాజ్‌మహల్ హోటల్, గాంధినగర్. బెంగుళూరు-9. ఫోన్ నెం: 2422

బొల్లి, మేహమచ్చలు, మేహపొడలు, మేహగ్రంథులు, పక్షవాయువు, బోదలు, నపుంసకత్వము, పిచ్చి, మూర్ఛ, హిస్టీరియా, ఉబ్బసము, టి. బి., డయాబెటిస్ (చక్కెర వ్యాధి), సుఖవ్యాధులు, పరిణామశూలలు (కడుపు నొప్పులు). సన్నపాటివారు లావగుటకు, సమస్త మొండి వ్యాధులకు సలహాలు.
ఔషధములు ఇవ్వబడును. కేటలాగు కోరికపై ఉచితముగ పంపబడును.
సూచన:— డయాబెటిస్ (చక్కెరవ్యాధి) ఔషధము వెంటనే నష్టయి చేయబడదు. ఔషధమునకై పూర్తి పైకము ముందుగా చెల్లించిన, వారి పేరు రిజిష్టరు చేసుకొని వరుస సంఖ్యలో ఔషధము పంపెదము

డాక్టరు గారితో సంప్రదించుటకు రుసుము రూ 5/-
పాత రోగులకు సలహా ఉచితము

గమనిక:—ఔషధములు తీసుకొనిరాగోరువారు, డాక్టరుగారికి పూర్తి పైకము చెల్లించి తీసికొనవచ్చును. ఔషధమునకు ఆర్డరిచ్చువారు డాక్టరుగారికి కనీసము రు. 20 లు అడ్వాన్సుగా చెల్లించిన, మిగత పైకమునకు ఔషధములు కంపెనీ నుండి వి. పి. గ పంపబడును. ఇచ్చిన మందులు ఏ పరిస్థితులలోను వాపస్ తీసికోబడవు. తీసికొన్న అడ్వాన్సులు వాపస్ యివ్వబడవు.

ఫోన్ నెం: 22.
టెలిగ్రామ్సు: 'లెప్సిన్' LEPSIN
మార్కాపురం (P.O.)
కర్నూలు జిల్లా. (A.P.)

ఇట్లు,
మేనేజరు,
అమరజ్యోతి ప్రొడక్ట్స్,
పి. బి. నెం. 28.

29 మంది నాగ విద్రోహుల లొంగుబాటు

ప్రభుత్వం క్షమాభిక్ష ఉత్తరువు ఫలితంగా

కోహిమా, జూలై 26—

కొంతమంది ప్రముఖ నాయకులతో సహా 29 మంది నాగ విద్రోహులు నిరాయుధులుగా నాగభూమి ప్రభుత్వానికి లొంగిపోయినట్టు నిన్నరాత్రి ఇక్కడకు అందిన సమాచారం వల్ల తెలియవచ్చింది.

జూలై ఒకటవ తేదీన ప్రకటించిన క్షమాభిక్ష ఫలితంగా లొంగిపోయిన వారిలో 24 మంది కోహిమా జిల్లాకు, ఆయిదుగురు మొకాక్‌చుంగ్ జిల్లాకు చెందినవారని తెలుస్తున్నది.

కోహిమా, మొకాక్‌చుంగ్ జిల్లాలలోని వివిధ గ్రామాల ప్రజలు నాగవిద్రోహులను కలుసుకొని ప్రభుత్వ తీర్పుకి గౌరవ చెప్పవలసిందిగా వారిని అభ్యర్థించడానికి యత్నిస్తున్నారు.

జూలై ఒకటవ తేదీనుంచి అమలులోకి వచ్చిన సార్వజనీనమైన క్షమాభిక్ష ఉత్తర్వును నాగవిద్రోహులు సద్వినియోగం చేసికొనని పక్షంలో తామే వారిని గెరిలియా గలమని పెక్కుమంది గ్రామస్థులు ప్రకటిస్తున్నారు.

ఆర్థిక మంత్రి ఎన్నికపై అప్పీలు

శ్రీ సిహెచ్. సుబ్బారావు పిటిషన్ త్రోసివేత

హైదరాబాద్, జూలై 26— ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఎన్నిక చెల్లదంటూ శ్రీ సిహెచ్. సుబ్బారావు దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌ను న్యాయమూర్తి శ్రీ పి. శ్రీనివాసాచారి ఏకైక సభ్యుడుగాగల ఎన్నికల ట్రిబ్యునల్ త్రోసివేసింది.

అవినీతి ఆరోపణలుచేస్తూ శ్రీ సుబ్బారావు దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్‌ను న్యాయమూర్తి ఈ విధంగా త్రోసివేశారు.

ఆర్థిక మంత్రి ఎన్నికపై అప్పీలు

శ్రీ సిహెచ్. సుబ్బారావు పిటిషన్ త్రోసివేత

హైదరాబాద్, జూలై 26— ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఎన్నిక చెల్లదంటూ శ్రీ సిహెచ్. సుబ్బారావు దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌ను న్యాయమూర్తి శ్రీ పి. శ్రీనివాసాచారి ఏకైక సభ్యుడుగాగల ఎన్నికల ట్రిబ్యునల్ త్రోసివేశారు.

దేశ పునర్నిర్మాణానికి దీక్షాయుత కృషి

అదే నిజమైన రాజకీయసేవ కాగలదని కర్నూలు సభలో ప్రధాని నెహ్రూ ఉద్బోధ

అధిక పన్నులపట్ల ప్రతిపక్షాలవారు ఆందోళన జరపడం అనుచితమని స్పష్టీకరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) కర్నూలు, జులై 25—

కర్నూలులో నేటి మధ్యాహ్నం జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తూ దేశ పునర్నిర్మాణానికి కృషి చేయడమే నిజమైన రాజకీయాలు కాగలవని ఉద్బోధించారు.

అదనపు పన్నులకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు వంకల్పించిన ఆందోళన చైనా దురాక్రమణను ప్రతిఘటించే శౌర్యతకు తోడ్పడదని ప్రధాని నెహ్రూ స్పష్టం చేశారు.

మన భూభాగంలో పెక్కు ప్రాంతాల ఇంకా పెకింగ్ ఆధీనంలో వుండగా వారిలా ఎందుకు వ్యవహరిస్తున్నారో అర్థం కావడం లేదనిపిస్తూ ఆయన అన్నారు.

ఆయన ఈ సందర్భంలో ఇంకా ఇలా వివరించారు:

"మన దేశంలో విశాలమైన ప్రాంతాలు ఇంకా చైనా వారి ఆధీనంలో వుండగా ప్రతిపక్షంలో ఈ విధమైన మార్పు రావడానికి కారణమేమిటో నేను ఊహించలేక పోతున్నాను.

"దేశ రక్షణకై ప్రజలు అశేష త్యాగాలు చేస్తున్న ఈ తరుణంలో కొత్త పన్నులను వ్యతిరేకించే ఎట్టి ఆందోళనగాని అర్థం లేనిదవుతుంది.

"చైనా మన దేశంపై దురాక్రమణ జరిపిన సమయం భారత ప్రజలు అంతఃకలహాలకు లోనై కాగలరని పెకింగ్ ప్రభుత్వం భావించింది. ఆ విధంగా అనైక్యంగా చీలిపోయే దేశాన్ని వారు చూడదలిచారు. కాని భారత ప్రజాస్వామికమంతా మనం పటిష్టమై ఒక్కటిగా ఏర్పడడంచేత చైనా ఆశలు అడియాసలైనవి. దేశం క్లిష్ట పరిస్థితిలో వున్నప్పుడు ప్రజలలో సమైక్య భావం పెల్లుబికుతుంది. కాని ఇప్పుడీ సమైక్యభావాన్ని ప్రజలు మళ్ళీ రుచిచేసినట్టు తమ బలాన్ని తిరిగి పొందగలుగుతారు. అంతఃకలహాలు తలయెత్తుతున్నప్పటికీ దేశం క్లిష్ట పరిస్థితులను ప్రజలు అధిగమించడానికి నేను చాలా బాధపడుతున్నాను. దేశాభ్యుదయాన్ని సాధించాలన్న మహోద్యమాన్ని వీరు విస్మరిస్తున్నారు.

"శత్రువునుంచి ఇంకా ప్రమాదం తొలగిపోనప్పటికి పన్నుల వ్యతిరేకోద్యమం వంటి కార్యకలాపాలలో పాల్గొనడం అనుచితం. చైనాను బాహాటంగా బలవరచకపోయినప్పటికి కొంతమంది వ్యక్తులు, పార్టీలు దేశాన్ని బలహీనపరచి చైనాకు తోడ్పడే విధంగా వ్యవహరించడం జరుగుతున్నది. అందుచేత దేశంలో తిరిగి సమైక్యం వటిష్ఠం కావాలని కోరుతున్నాను.

"నేను గత పదిహేను సంవత్సరాలుగా దేశాభ్యున్నతికై కృషి చేస్తున్నాను. ప్రజలలో నా పట్లగల విశ్వాసంతోనే నేను ముందుకు సాగుతున్నాను. ఆ విధంగానే ప్రజలు తమపైగల విశ్వాసాన్నికూడా పదిలపరచుకొనవచ్చును. ఒక పక్క దురాక్రమణను ప్రతిఘటించడానికి రక్షణ కృషిలోను, మరొక పక్క అభివృద్ధి కార్యక్రమాలలోను ప్రజలు పాల్గొని కష్టించి పనిచేయవలసివున్నది.

కర్నూలు పట్టణం అభివృద్ధి

"కర్నూలుకు నేను రావడం ఇది మూడవ సారి. ఈ పట్టణం అభివృద్ధి చెందుతున్నట్టు చూచాను.

"ఇప్పటి రాజకీయ వాతావరణంలో రాజకీయ విభేదాలు తావివ్వడం సముచితం కాదు. ప్రాజెక్టు నిర్మాణం వంటి నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను అమలు జరపడానికి కృషి చేయాలి.

శ్రీశైలం ప్రాజెక్టు తరతరాల వారికి విద్యుచ్ఛక్తి, తదితర అవసరాలకు వినియోగపడగలదని ఆశిస్తున్నాను. ఇటువంటి ప్రాజెక్టుల వల్ల దేశ స్వరూపమే మారిపోతుంది."

"ఆధునిక పరిశ్రమల అభివృద్ధి కవుకగలిగించే విద్యుచ్ఛక్తిపై ప్రధానంగా ఆధారపడివున్నది. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి వినియోగాలపై దేశాభివృద్ధిని అంచనా వేయవచ్చును.

"దేశంలో విద్యుచ్ఛక్తి పరిశ్రమల సైన్సు వ్యవసాయరంగాల అభివృద్ధికై గత పదిహేనేళ్ళుగా అశేష కృషి కొనసాగింది.

ఈ రంగాలలో వేలాది సాంకేతిక నిపుణులు తదితర సిబ్బంది మంచి శిక్షణ పొందారు. విదేశాల సహాయాన్ని ఎంతోకాలం పొందకుండా దేశం స్వయం సమృద్ధం కావడానికి తీవ్రకృషి చేయాలి. జనాభా పెరిగే కొలదీ సమస్యలు కూడా పెరుగుతుండడం సహజం. అయితే ఈ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకొనాలి.

"ధరలు పెరగడానికి తగినంతగా ఉత్పత్తులు లేకపోవడం, సక్రమంగా పంపిణీ జరగకపోవడం కారణం. పైగా చిల్లర వ్యాపారులుకూడా ధరలతో చెలగాటమాడుతున్నారు. "అధునికవర్గతలో దేశాన్ని పారిశ్రామికవంతం చేయాలన్నది ప్రధాన లక్ష్యమే అయినప్పటికి దీనికి వ్యవసాయ రంగంకూడా విశేషంగా తోడ్పడవలసి వున్నది.

"ఆంధ్రప్రదేశ్ రైతులు వ్యవసాయ రంగంలో ఇతర రాష్ట్రాలవారితో పోల్చితే గణనీయమైన అభివృద్ధినే సాధించారని చెప్పాలి."

జవహర్‌లాల్ నెహ్రూ "యుగ పురుషుడు"

తొలుత ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రధాని నెహ్రూకు స్వాగతం చెప్పిన సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ యుగపురుషుడని అభివర్ణించారు.

జిల్లా పరిషత్తు తరపున అధ్యక్షుడు శ్రీ ఎమ్. సుబ్బారెడ్డి, పురపాలక సంఘం తరపున శ్రీ పి. రామయ్య, జిల్లా కాంగ్రెసు కమిటీ తరపున అధ్యక్షుడు శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య ప్రభృతులు ప్రధాని నెహ్రూకు పూల మాలలు వేసి స్వాగత పత్రాలు సమర్పించారు.

వేదికపై గవర్నర్ శ్రీ శ్రీనివాసన్, డాక్టర్ కె. ఎల్. రావు రాష్ట్ర మంత్రులు, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రభృతులు ఆసీనులైనారు.

శ్రీ నెహ్రూ హైదరాబాద్ పయనం

ప్రధాని నెహ్రూ ప్రత్యేక రైలులో బయలుదేరి హైదరాబాద్ వెళ్ళారు. ఆయన రేపు పోచంపాడు ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు.

ఉత్తర సరిహద్దు పొడవునా చైనా సేనల సమీకరణ

ఇండియా ప్రభుత్వ ప్రతినిధి వివరణ

న్యూఢిల్లీ, జులై 25—

ఉత్తర సరిహద్దు పొడవునా చైనీస్ దళాలు కేంద్రీకృత మవుతున్నవని గత కొద్ది వారాలుగా జరిపిన పరిశీలనలవల్ల తెలియవచ్చినట్టు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు నేడిక్కడ ప్రకటించారు.

చైనీస్ దళాలు తగినంత పెద్ద సంఖ్యలోనే సరిహద్దులకు తరలివస్తున్నవని అయితే ఈ ప్రతినిధి తెలియజేశారు. చైనీస్ దళాలు కేంద్రీకృతమవుతున్న వార్తలు వివిధ వర్గాల ద్వారా తెలియవచ్చినందువల్ల నిస్సందేహమేనని వివరించారు.

పెకింగ్ వైఖరిలో వచ్చిన ఈ పరిణామం వల్ల ఇండియా భద్రతకు మరొక సారి ప్రమాదం ఏర్పడిందని ఈ విషయాన్ని న్యూఢిల్లీలోని కొలంబో సమావేశంలో పాల్గొన్న ఆరు ఆసియా రాజ్యాల ప్రతినిధులు దాదాపు ఆయా దేశాలకు తెలియజేయగలమని చెప్పారు.

సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితిని పెంచడానికి చైనా యత్నిస్తున్నదని దీనికి తోడు చైనా పాకిస్తాన్‌ల ప్రగాఢమైత్రిపై ఉభయ దేశాలు చేసిన ప్రకటన రెండు దేశాల రోమగల విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనవలసిన భారత ప్రభుత్వానికి బాధాకరంగా వున్నదని ఈ ప్రతినిధి వివరించారు.

పాకిస్తాన్‌పై ఎవరైనా దాడి జరిపితే అనియోగ్య ఒక పెద్ద రాజ్యం జోక్యం చేసుకుంటుందని పాక్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టో ప్రకటనను పురస్కరించుకుని భారత ప్రతినిధి పై విధంగా వ్యాఖ్యానించినట్టు భావిస్తున్నారు.

భుట్టో ఆ పెద్ద రాజ్యం పేరును వెల్లడించక పోయినప్పటికి అది చైనామేనని స్పష్టపడుతున్నది.

అఖిల భారత కాంగ్రెసు కమిటీతో సన్నిహిత సంబంధం

యూరప్‌లోని రాజకీయపక్షాలు కోరుతున్నట్టు శ్రీ షా వివరణ

న్యూఢిల్లీ, జులై 25— అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కె కె షా నిన్న ఇక్కడ మాట్లాడుతూ, బెల్జియం, ఫ్రాన్సు, ఇంగ్లండు, ఇటలీలలోని అన్ని రాజకీయ పక్షాలు అఖిల భారత కాంగ్రెసు కమిటీతో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకోవాలని ఆతురత చెందుతున్నవని చెప్పారు.

పై దేశాలలోను, యుగోస్లావియాలోను పర్యటించి నిన్న ఇక్కడకు వచ్చిన శ్రీ షా అంతర్జాతీయ సమస్యలపై ఆ రాజకీయ పక్షాలు ప్రదర్శించిన వైఖరి తనను ఆకర్షించిందని అన్నారు.

అక్కడి రాజకీయ పక్షాలలోకూడా విర్వాహకవర్గం, పార్లమెంటరీ వర్గాల మధ్య విభేద సమస్య కలదని ఆయనఅన్నారు.

కాశ్మీర్ సమస్యను గురించి శ్రీ షా ప్రస్తావిస్తూ, మన వాదం వట్ల అవగాహన పెరుగుతున్నట్టు తాను విశ్వసిస్తున్నానన్నారు.

న్యూయార్క్ కాటన్

న్యూయార్క్, జులై 25—

ఓపెనింగ్ ...	32.75
క్లోజింగ్ ...	32.79

భూమి తనఖా బ్యాంకులకు బుంగపాలు

రు. 18 కోట్ల మేరకు మంజూరు చేయడానికి జీవిత భీమా సంస్థ నిర్ణయం

బొంబాయి, జులై 25— దేశంలోని భూమి తనఖా బ్యాంకులకు అడ్వాన్సుల రూపంలో 18 కోట్ల రూపాయలను మంజూరు చేయడానికి జీవిత భీమా సంస్థ అంగీకరించినదని సంస్థ చైర్మన్ శ్రీ బి కె కాల్ తెలియజేశారు.

శ్రీ కాల్ నేడిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ ఈ మొత్తాన్ని ఇప్పటి పరిస్థితిలో మంజూరు చేయడానికి నిర్ణయించడం సంస్థ త్యాగమేనని తాను భావిస్తున్నానన్నారు.

1962-63 లో జీవిత భీమా సంస్థ మొత్తం 745 కోట్ల రూపాయల వ్యాపారం చేసిందని సంస్థకు 17.6 లక్షల పాలసీలు సమోదు చేయబడినవని ఆయన తెలియజేశారు.

సంస్థ వెయ్యి కోట్ల విలువగల వ్యాపారం చేయాలన్న లక్ష్యం క్రమేణా జరుగుతున్న అభివృద్ధి వల్ల సాధింపబడుతుందన్నారు.

వ్యాపార నిర్వహణ కంటె పాలసీలు కలిగిన వారికి తగు సేవ చేయడం ముఖ్యమైన సమస్య అని అన్నారు.

సాలీనా నూటికి పదిహేను వంతుల మేరకు సంస్థ వ్యాపారం హెచ్చుతున్నదని శ్రీ కాల్ తెలిపారు.

ఈ ఆర్థిక సంవత్సరం మొదటి మూడు మాసాలలోను కార్పొరేషన్ 82 కోట్ల మేరకు వ్యాపారం చేసిందని గత మేనెల ఇదే కాలంలో 88 కోట్ల విలువగల వ్యాపారం జరిగిందని వివరించారు.

ఇండియా, పాకిస్తాన్‌లకు అమెరికా సహాయం

వాషింగ్టన్, జులై 25— ఇండియా, పాకిస్తాన్‌ల కాశ్మీర్ వివాదం పరిష్కరించుకొనకపోయిన పక్షంలో వాటికి చేసే ఆర్థిక సహాయంలో కోత విధించాలన్న ప్రతిపాదనను అమెరికా విదేశ వ్యవహారాల సంఘం తిరస్కరించింది.

రిపబ్లికన్ పార్టీ ప్రతినిధి శ్రీ విలియం బ్రూమ్ ఫీల్డ్ ఈ ప్రతిపాదనను చేశారు.

ఇండియా, జోర్డాన్‌లమధ్య వాణిజ్యం ఒప్పందంపై ఇటీవల ఢిల్లీలో సంతకాలు జరిగినప్పటి ఫొటో

దేశ భాషా పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలు

పూనా సభలో మంత్రి శ్రీ గోపాలరెడ్డి హామీ

పూనా, జులై 26—

భాషా పత్రికలకు ప్రభుత్వ ప్రకటనలను ఇచ్చే విషయంలో తాము ఉదారవైఖరినే అవలంబిస్తామని కేంద్ర రేడియో, సమాచార శాఖ మంత్రి డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి నిన్న ఇక్కడ పునరుద్ఘాటించారు.

చిన్న పత్రికలపట్ల మరింత ఉదార వైఖరిని చూపగలమని ఆయన చెప్పారు.

భారతీయ భాషా పత్రికల సంఘం సమావేశంలో శ్రీ గోపాలరెడ్డి ప్రసంగిస్తూ, భాషా పత్రికలకు ప్రభుత్వం ఇచ్చే ప్రకటనల సంఖ్య ఇప్పటికటికంటే గణనీయంగా పెరిగినదని అన్నారు.

అంతకుముందు సంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. ఆర్. టబ్ మంత్రికి స్వాగతం చెబుతూ, చిన్న తరగతి, మధ్య తరగతి పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

జర్నలిస్టులకు ఉద్బోధ

వార్తా పత్రికలు ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేస్తాయని, అందువల్ల జర్నలిస్టులు తమ రచనల పట్ల తగు జాగ్రత్త వహించడం అత్యవసరమని శ్రీ గోపాలరెడ్డి నిన్న ఇక్కడ అన్నారు.

పూనా వర్కింగ్ జర్నలిస్టుల సంఘం సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ జర్నలిస్టులు విస్పష్టంగా వ్యవహరించక పోయినట్టయితే ప్రజాసేవచేయడం కష్టమని చెప్పారు.

భారతీయ వార్తా పత్రికలు స్థానిక వార్తలను, సామాన్య పాఠకులకి ఆసక్తిదాయకంగా వుండే వార్తలను విస్మరించి విదేశీ వార్తలను హెచ్చుగా ప్రచురిస్తున్నవని ఆయన విమర్శించారు.

మన కవులను, సంగీత విద్వాంసులను, సాహిత్యవేత్తలను, కళాకారులను పత్రికలలో విశేషంగా ఆదరించాలని ఆయన చెప్పారు.

చైనీస్ దురాక్రమణ ఫలితంగా ఏర్పడిన జాతీయ అత్యయిక పరిస్థితిని గురించి ఆయన ప్రస్తావిస్తూ ప్రజల నైతిక శక్తిని పెంపొందించడంలో పత్రికలు క్రమబద్ధంగా కృషి చేసినవని అన్నారు.

విజయవాడలో కొత్త విద్యాలయం

"బాల భారతి" ఆధ్వర్యాన త్వరలో ప్రారంభం

విజయవాడ, జులై 26— విద్య, కళ, వృత్తి విద్యలలో బాల, బాలికలు చిన్నతనం నుంచి నుశిక్షణ పొంది, ప్రజ్ఞులైన పిమ్మట స్వయం పోషకులై జీవితగతిలోగెలవటం చేసుకోడానికి ఒక పథకాన్ని సమకూర్చాలనే ఉద్దేశ్యంతో, "బాల భారతి"లో ఒక పాఠశాలను నిర్వహించడం అవసరమని, నిర్వాహక మండలి తీర్మానించింది.

ఈ విద్యాలయాన్ని ఆగస్టు 15వ తేదీ నుంచి సక్రమ కార్యక్రమంతో ప్రారంభించాలని శ్రీయుతులు కమిడిపాటి వెంకట నీతారామయ్య, భాగవతుల రామచంద్రశాస్త్రి, వేటుగోపాల్‌గారలు కొత్త విద్యా విధానం ప్రణాళికను రూపొందిస్తున్నారు.

రష్యా సరిహద్దు వైపు చైనా సేనల తరలింపు

పెద్ద ఎత్తున జరుగుతున్నట్టు వార్తలు

హాంగ్‌కాంగ్, జులై 26—

చైనా ప్రభుత్వం సోవియెట్ సరిహద్దుల వైపునకు తన సాయుధ దళాలను పెద్ద ఎత్తున తరలిస్తున్నట్టు కొన్ని వార్తలు తెలుపుతున్నవి.

చైనా, రష్యాలమధ్య సిద్ధాంత విభేదాలు మరింత తీవ్రరూపం దాల్చిన కారణంగా పెకింగ్ ఈ చర్యకు పూనుకొనట్టేనట్టు ఈ వార్తలు వల్ల తెలుస్తున్నది.

ఫార్మోసాకు దగ్గరలోవున్న కియాంగ్సీ, కాంగ్‌టాంగ్ రాష్ట్రాలనుంచి చైనా తన సాయుధ బలాలను తరలిస్తున్నట్టు ఈ వార్తలు పేర్కొంటున్నవి.

అయితే రష్యాకు తనకు మధ్య వెంటనే సంఘర్షణ ఏర్పడగలదన్న భావంతో కాక తన్ని వైపులా తమ సరిహద్దులను కట్టుదిట్టం చేసుకొనాలన్న భావంతో పెకింగ్ ఇలా చేస్తున్నదనిపరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

ఇది ఇలావుండగా రష్యాను అవమానపరచే విధంగా చైనా ప్రజలలో తీవ్రమైన ప్రచారం సాగుతున్నదని పెకింగ్ నుంచి హాంగ్‌కాంగ్‌కు వచ్చిన కొందరు ప్రయాణీకులు చెప్పారట.

రష్యాను విశ్వసించరాదన్న నినాదం చైనాలో జరిగే బహిరంగ సభలన్నిటిలోను తరచుగా వినిపిస్తున్నదట.

ఇంతేగాక సోవియట్ యూనియన్ తమకు వ్యతిరేకంగా ఇండియాకు ఆయుధాలు సరఫరా చేస్తున్నదని పెట్టుబడిదారి దేశాలతో మైత్రి నెరపుతున్నదని కూడా ఈ వర్గాలలో చైనా వారు విమర్శిస్తున్నట్టు తెలుస్తున్నది.

అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ఒప్పందం

మాస్కో, జులై 25—అణ్వస్త్ర పరీక్షల నిషేధం విషయంలో రష్యా, బ్రిటన్, అమెరికాలమధ్య పాక్షిక ఒప్పందం కుదిరినట్లు నేడిక్కడ అధికార రీత్యా ప్రకటించారు.

అంతర్జాతీయ రంగంలో ఉద్రిక్త పరిస్థితి సడలించబడడానికి, శాంతిని పటిష్ఠం చేయడానికి ఈ ఒప్పందం కుదరడం ప్రధానమైన ప్రథమ తర్క కాగలదని మూడు అగ్ర రాజ్యాల ప్రతినిధులు అంగీకరించారు.

భూ గర్భంలో జరిపే అణ్వస్త్ర పరీక్షలు మినహాయించి మిగతావాటిపై ఈ ఒప్పందం రూపొందించబడింది.

వాతావరణం, సముద్రగర్భం, రోదసీలలో జరిపే అణ్వస్త్ర పరీక్షల నిషేధంపై ఈ ఒప్పందం కుదిరినట్టు పై ప్రకటనలో తెలియజేశారు

రష్యా, బ్రిటన్, అమెరికా ప్రతినిధులయిన శ్రీ గ్రోమికో, లార్డ్ హెయిల్‌షామ్, ఆవెరల్ హారిమన్‌లు దీనిపై నేటి సమావేశంలో అంగీకారానికి వచ్చారు.

మాస్కో సమావేశానికి ప్రధాని క్రుశ్చెవ్ ఈ నెల 15వ తేదీన ప్రారంభోత్సవం చేశారు.

1955 లో ఆస్ట్రియన్ శాంతి సంధి జరిగిన తర్వాత తొలుత, పశ్చిమ రాజ్యాల మధ్య జరిగిన ఈ ఒప్పందమే ప్రధానమైనదని భావిస్తున్నారు.

నేటి చర్చలు రెండుసార్లు వాయిదావేసిన పిమ్మట మూడవసారి జరిగిన సమావేశంలో ఈ ఒడంబడిక కుదిరింది.

లాంఛనప్రాయంగా మూడు దేశాల ప్రతినిధుల మధ్య నేటి మధ్యాహ్నం జరుగవలసిన సమావేశం అనుకున్న కాలానికి గంటన్నర ఆలస్యంగా ప్రారంభింపబడింది.

డీన్‌రస్క్, లార్డ్‌హోమ్‌ల త్వరలో మాస్కో రాక

అమెరికా ప్రతినిధి శ్రీ ఆవెరల్ హారిమన్ నేడిక్కడొక ప్రకటనచేస్తూ పాక్షిక ఒప్పందంపై సంతకం చేయడానికి అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్ త్వరలోనే మాస్కోకు రాగలరని తెలియజేశారు.

బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్‌హోమ్ మాస్కో చర్చలలో కుదిరిన ఒప్పందంపై సంతకాలు చేయడానికి త్వరలో రాగలరని ఇక్కడి చర్చలలో పాల్గొన్న బ్రిటిష్ ప్రభుత్వం అధికార ప్రతినిధి లార్డ్ హెయిల్‌షామ్ ప్రకటించాడు.

ఈ ఒడంబడిక 1500 పదాలతో వున్నది.

శ్రీ హారిమన్, లార్డ్ హెయిల్‌షామ్‌లు వారి సలహాదారులతో సహా త్వరలోనే ఇక్కడనుంచి బయలుదేరి స్వదేశాలకు వెడతారు. పాక్షిక ఒప్పందానికి సంబంధించిన ప్రతులను తమ తమ ప్రభుత్వాలకు అందజేస్తారు.

ఈ ఒప్పందంపై మాస్కోలో త్వరలోనే సంతకాలు జరుగగలవని భావిస్తున్నట్టు పై ప్రకటనలో పేర్కొన్నారు.

మూడు అగ్ర రాజ్యాల ప్రతినిధివర్గాల

[మిగతా 8 వ కాలంలో]

ప్రధాని నెహ్రూ హైదరాబాద్ రాక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 26 — ప్రధాని నెహ్రూ నేటి రాత్రి కర్నూలు నుంచి ప్రత్యేక రైలులో ఇక్కడికి తిరిగి వచ్చారు.

మార్గమధ్యంలో ఆయన ప్రయాణం చేస్తున్న రైలు గద్వాల, చేపుట్ట, మహబూబ్ నగర్, తిమ్మాపురంలలో ఆగింది.

రైలు ఆగినచోట్ల కూడా రైలుమార్గం పొడవునాగల గ్రామాల ప్రజలు రైలు దగ్గరకువచ్చి తమ ప్రియతమ నాయకునికి హార్దార్వనాలు పలికారు.

మహబూబ్‌నగర్‌లో సభా కార్యక్రమం మొదట్లో ఏర్పాటు కాలేదు. కాని వేలాది ప్రజలు తమను చూడడానికి వచ్చినందున శ్రీ నెహ్రూ అక్కడ రైలుదిగి ప్రక్కనే ఏర్పాటైన వేదికపై మంచి రెండు నిమిషాలు వారి నుద్దేశించి ప్రసంగించారు.

ప్రజలలో సమైక్యం వుండవలసిన అవసరాన్ని ఆయన తన ప్రసంగంలో నొక్కిచెప్పారు.

ఈ సభలోనే 80 సంవత్సరాలు వయస్సుగల ఒక వృద్ధుడు శ్రీ నెహ్రూకు దండ వేయాలని అభిలషిస్తూ విలబడగా ప్రధాని ఆతనిని గమనించారు.

వెంటనే ఆ వ్యక్తిని తన వద్దకు తీసుకురావలసిందిగా శ్రీ నెహ్రూ పోలీసులను కోరారు.

అప్పుడు ఆ వృద్ధుడు శ్రీ నెహ్రూ మెడలో దండ వేశాడు.

తిమ్మాపురంలోను ఇతర చోట్ల కూడా ప్రజలు ఇలాగే తమ ప్రధానికి సంతోష సంరంభాలతో స్వాగతమిచ్చారు.

రాజమండ్రి పబ్లిక్ రిలేషన్స్ మేజర్ శ్రీ పగోరియాను గత మంగళవారం నాడు అయిదుగురు వ్యక్తులు కొట్టి తీవ్రంగా గాయపరచారని బికనీర్ వార్త.

ఇండియా - రష్యా స్నేహ సంబంధాలు

తాము చాలా ప్రాధాన్యం ఇస్తున్నట్టు సోవియెట్ ప్రధాని కృశ్చెవ్ వివరణ

మాస్కో, జులై 25 —

ఇండియాతో స్నేహ సంబంధాలకు అంతర్జాతీయ వ్యవహారాలలో శాంతి, సహకారాలకోసం రష్యా సాగిస్తున్న కృషిపట్ల ఆ దేశం చూపుతున్న శ్రద్ధకు తాము చాలా ప్రాముఖ్యం ఇస్తున్నట్టు సోవియెట్ ప్రధాని కృశ్చెవ్ నేడు తెలిపారు.

శ్రీమతి ఇందిరాగాంధి గౌరవార్థం ఇక్కడి భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ ఏర్పాటు చేసిన విందులో కృశ్చెవ్ ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

ప్రధాని నెహ్రూ నాయకత్వం కింద ఇండియా సాధించిన పురోభివృద్ధి తమకు చాలా సంతోషాన్ని కలిగించినదని కృశ్చెవ్ చెబుతూ శాంతి పరిరక్షణకు, ఆర్థికాభివృద్ధి సాధనకు అది సాగిస్తున్న కృషి జయప్రదం కావాలని తాము కోరుతున్నామన్నారు.

ఒక విదేశ రాయబార కార్యాలయంలో ఏర్పాటైన విందుకు సోవియెట్ ప్రధాని తన కుటుంబంతో సహా హాజరు కావడం చాలా అరుదు.

ఈ విందుకు కృశ్చెవ్ తన భార్యతోను, కుమార్తెతోను కలసి వచ్చారు.

ఈ విందుకు హాజరైన వారిలో మొదటి అంతరిక్ష యాత్రికురాలు వాలెంటినా టెరిష్కోవా, సోవియెట్ విదేశాంగ మంత్రి గ్రోమికో ప్రభృతులున్నారు.

బ్రిటన్‌నుంచి చైనా కొనుగోలుచేసిన విమానాలు ఇండియా మీదుగా ప్రయాణం చేయడానికి అనుమతి

న్యూఢిల్లీ, జులై 25— బ్రిటన్ నుంచి చైనా కొనుగోలు చేసిన ఆరు వైకౌంట్ విమానాలు ఇండియా గుండా ప్రయాణం చేయడానికి అనుమతి మంజూరు చేయడం మామూలు అంతర్జాతీయ అవసరాలవనుపరించి చేయబడినట్టు నేడిక్కడ అధికారయుతంగా తెలియజేశారు.

1961 డిసెంబర్‌లో బ్రిటన్ విమానాల కొనుగోలుకు చైనా చేసుకొన్న ఒప్పందాన్ని అనుసరించి ఈ ఆరు విమానాలు ఇండియా మీదుగా ప్రయాణించడానికి అనుమతి వ్యవహరించిందిగా బ్రిటిష్ ప్రభుత్వం కొన్ని నెలల క్రితం భారత ప్రభుత్వాన్ని కోరింది.

ఈ విమానాలు బ్రిటిష్ దేశపు చిహ్నాలతోను, బ్రిటిష్ వైమానిక సిబ్బందితో హాంకాంగ్ వెడతాయి.

మంత్రి పదవికి అల్గురాయ్ శాస్త్రి రాజీనామా

ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆమోదం

ప్రతికూల పక్షానికి చెందిన మరికొందరు మంత్రులుకూడా రాజీనామాలు చేసినట్టు వార్త

లక్నో, జులై 25—

ఉత్తర ప్రదేశ్ అటవీ శాఖామంత్రి పదవికి శ్రీ అల్గురాయ్‌శాస్త్రి రాజీనామా చేసినట్టు ప్రభుత్వ భవనంనుంచి నేటి రాత్రి ఒక ప్రకటన వెలువడింది.

ఈ రాజీనామాను గవర్నర్ ఆమోదించినట్టు కూడా దీనిలో వుంది.

ఈ వ్యవహార సందర్భంలో ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా నేటి రాత్రి ఒక ప్రకటన చేయగలరని ఇక్కడ అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది.

శ్రీ గుప్తా చేయవున్న ప్రకటన శ్రీ అల్గురాయ్ శాస్త్రికి, మంత్రివర్గంలోని ఆయన సహచరులకు కొంత సంతృప్తిని కలిగించవచ్చునని ఇక్కడ భావిస్తున్నారు.

రాజీనామాలకు మరి కొందరు మంత్రుల నిర్ణయం

లక్నో, జులై 25—ఉత్తర ప్రదేశ్ మంత్రివర్గంలోని ప్రతికూల వర్గానికి చెందిన నలుగురు మంత్రులు, ఒక ప్రైవేట్ మంత్రి ముగ్గురు ఉపమంత్రులు, ఒక పార్లమెంటరీ కార్యదర్శి తమ పదవులకు రాజీనామా చేయాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తున్నది.

తమ రాజీనామా పత్రాలను కాంగ్రెస్ అధిష్ఠాన వర్గానికి అందజేయాలని వారు నిర్ణయించినట్టు ఈ వర్గం ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ రాజీనామా పత్రాలను తీసుకుని ఒక ప్రత్యేక దూత ఈ రాత్రి బయలుదేరి ఢిల్లీ వెడుతున్నారు.

రాజీనామాలు చేసిన వారిలో శ్రీ అల్గురాయ్ శాస్త్రి కాక ఈ కింది వారున్నారు.

శ్రీ కమలాపతి త్రిపాఠి (ఆర్థికమంత్రి) శ్రీ చరణ్‌సింగ్ (వ్యవసాయమంత్రి) శ్రీ జగన్నాథ్ శర్మ (సహకార శాఖామంత్రి) శ్రీ గోవింద సహాయ్ (స్టేట్ మంత్రి), శ్రీయుతులు బలదేవ్ సింగ్ ఆర్య, బహాగుణ జయరామ్ వర్మ (ఉపమంత్రులు) శ్రీ ధర్మదత్ వైద్య (పార్లమెంటరీ కార్యదర్శి).

శ్రీ సి. బి. గుప్తా ప్రకటన

ఉత్తరప్రదేశ్ అటవీ శాఖామంత్రి శ్రీ అల్గురాయ్‌శాస్త్రి తన పదవికి రాజీనామా చేసినట్టు ప్రభుత్వం నుంచి నిన్న రాత్రి ప్రకటన జరిగిన సమయంలోనే ముఖ్యమంత్రి శ్రీ సి. బి. గుప్తా కూడా ఒక ప్రకటనను చేశారు.

శ్రీ శాస్త్రికి తనకు మధ్య కొంతకాలంగా విభేదాలు వున్నందుకు ఆయన తన విధానాన్ని తెలియజేస్తూ, ఈ విభేదాల విషయమై తమ ఉభయుల మధ్య సంప్రతింపులు జరిగినవని, అయితే పెక్కు సమస్యపై ఏకీభావం కుదరలేదని తెలియజేశారు.

ఈ విభేదాలు మరింతంగా పెచ్చు పెరిగిపోయిన పలితంగా శ్రీ శాస్త్రి రాజీనామా చేయాలని నేను కోరవలసి వచ్చినదని ఆయన చెప్పారు.

శ్రీ శాస్త్రితో తనకుగల విభేదాలను గురించి పత్రికలలో వచ్చిన వార్తలు అపోహలను కలిగించేవిగా వున్నవని, శ్రీ శాస్త్రి తాను వ్రాసిన ఆఖరి లేఖలో ఈ అపోహలను తొలగించాలని శ్రీ గుప్తా అన్నారు.

అటవీ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేయాలని శ్రీ శాస్త్రికి నేను చేసిన విజ్ఞప్తి రాజకీయ ప్రయోజనాలపై ఆధారపడి లేదని మా దృక్పథాలలో భేదం వచ్చిన ఫలితంగానే తాను ఆయనను రాజీనామా చేయవలసిందిగా కోరానని శ్రీ గుప్తా వివరించారు.

శ్రీ శాస్త్రిని నొప్పించాలన్న ఉద్దేశం తనకు లేదని ఆయన అన్నారు.

ఈ విషయాన్ని ఇతర మంత్రులుకూడా వివరించి సమస్యను సహృదయంతో పరిశీలించ వలసిందిగా కోరానని ఆయన చెప్పారు.

శ్రీ శాస్త్రికి తనకు మధ్య అభిప్రాయ భేదాలు వున్నప్పటికి. ఆయన తనతోపాటు కలసిమెలసి పనిచేశారని, ఆయన రాజీనామా వల్ల ఎటువంటి చిక్కులు కలుగబోవని, శ్రీ శాస్త్రి ఎప్పటి మాదిరిగానే తనకు సహకార మిత్రుడుగలరని ఆశిస్తున్నానని శ్రీ గుప్తా అన్నారు.

ఆ తర్వాత శ్రీ గుప్తా విలేకరులతో మాట్లాడుతూ, తాను కూడా గవర్నర్‌కు రాజీనామా పత్రాన

మహబూబ్‌నగర్ పారిశ్రామిక వాటిక

మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య సందర్శన

మహబూబ్‌నగర్, జూలై 26—రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి డాక్టర్ ఎం ఎస్ లక్ష్మీనరసయ్య ఈ నెల 21 వ తేదీన ఇక్కడ నిర్మాణంలో వున్న పారిశ్రామిక వాటికను సందర్శించారు. ఈ పారిశ్రామిక వాటికలో 28 పరిశ్రమలను నెలకొల్పడానికి ఏర్పాట్లు వున్నవి. మంత్రి డాక్టర్ లక్ష్మీనరసయ్య వెంట రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ రాజారాం కరణ్, పరిశ్రమలశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ మనోహరసింగ్, తహసీల్దార్ శ్రీ వెంకట్రామారావు వున్నారు.

వడ్డాణి పారిశ్రామిక సహకార సంఘాన్నికూడా మంత్రి శ్రీ లక్ష్మీనరసయ్య సందర్శించారు. వీరి సాధక బాధకాలను మంత్రికి వివరించారు. నల్లమల ఉత్పత్తి కేంద్రాన్నికూడా మంత్రి సందర్శించారు. యనుగొండ చేనల ఉత్పత్తిదారుల సహకార సంఘాన్ని కూడా ఆయన సందర్శించారు. కాసన సత్యులు శ్రీ కొత్త కేశవులు మంత్రికి స్వాగతం చెప్పారు.

అన్నారిగుడా అగ్నిబాధితులు

ప్రభుత్వంచే ఆర్థిక సహాయం మంజూరు

ఆత్మకూరు, జూలై 26—ఆత్మకూరు పంచాయతీ సమితిలోని అన్నారిగుడా అగ్నిబాధితులు 11 మందికి ఒక్కొక్కరికి 30 రూపాయల వంతున ఆర్థిక సహాయం చేశారు.

అన్నారిగుడా గ్రామంలో గత నెలలో జరిగిన అగ్ని ప్రమాదంలో కొన్ని ఇండ్లు దగ్ధమైనవి. శ్రీ మోహన్‌రెడ్డి శ్రీ మహమ్మద్ సూర్జత్ ఆ మొత్తాన్ని అగ్నిబాధితులకు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎం సత్యనారాయణరావు సమక్షంలో పంపిణీ చేశారు.

ప్రతిజ్ఞా ప్రచారం

మహబూబ్‌నగర్ జిల్లాలో పరిశీలకబృందం సభ్యుల పర్యటన

మహబూబ్‌నగర్, జూలై 26— కేంద్ర ప్రభుత్వం నియమించిన ప్రజాభిప్రాయ ప్రచార పరిశీలక బృందం సభ్యులు శ్రీ రహన్‌లాల్ చతుర్వేది ఈనెల 21 వ తేదీన ఇక్కడ జిల్లా సమాచార కేంద్రాన్ని సందర్శించారు.

శ్రీ చతుర్వేది కాశీరెడ్డిపల్లి గ్రామాన్ని కూడా సందర్శించారు. ఆయన వెంట శ్రీ రామచేనారెడ్డి బ్లాకు డెవలప్‌మెంటు అధికారి శ్రీ ఎస్. సత్యనారాయణ ఆయనకు స్వాగతం చెప్పారు. రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ రాజారాం కరణ్ శ్రీ చతుర్వేది వెంట వున్నారు.

శ్రీ చతుర్వేది ఇక్కడ వివిధ ప్రజా సంస్థల ప్రతినిధులను కలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ శ్రీ దస్తగిరి క్యూదేషి, జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ కె. రామచంద్రారెడ్డి (ఎం ఎల్. సి) కూడ ఆయనను కలుసుకొని ప్రజాభిప్రాయ ప్రచారంపై కొన్ని సూచనలు అందజేశారు.

రేడియోలో గ్రామస్థుల కార్యక్రమం పట్ల ప్రత్యేకంగా వున్నదని, అయితే తర్వాత మరీ దీర్ఘంగా వుంటున్నవని విలేకరుల బ్లాక్ అధ్యక్షులు శ్రీ వి. నారాయణ్‌గౌడ్ సూచించారు. గ్రామస్థుల కార్యక్రమంలో జానపద గీతాలు వుండడం అవసరమని రచనా సమితి అధ్యక్షులు శ్రీ జి నర్సిరెడ్డి సూచించారు.

ప్రతివారం అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా ముఖ్యకేంద్రాలలో చిత్రప్రదర్శనలు ఏర్పాటు చేయాలని శ్రీ రామారావు (న్యాయవాది) సూచించారు.

బాపట్లలో గజదొంగ అరెస్టు

పోలీసులచే విలువైన దుస్తుల స్వాధీనం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బాపట్ల, జూలై 26— గుంటూరు జిల్లా వాయల్పాడు తాలూకా మంచూరుకు చెందిన అక్కిళ్ళయ్య అనే రామిశెట్టి సుబ్బారావు (25) ను ఇక్కడి పోలీసులు అరెస్టు చేశారు. ఇతడు పేరుమోసిన దొంగ. పాత నేరస్తుడు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కొడుకునని, ఇంజనీరింగ్ విద్యార్థినని చెప్పేవాడు.

అతడు ఇక్కడ చిత్తూరు జిల్లా కలెక్టరుకు చెందిన జీపు డ్రైవరు అనే అమ్మాయితో కలసి వుంటున్నాడు. అతనికి దొంగతనాలలో ఎం శివలింగం అనే లారీడ్రైవర్ సాయపడేవాడు. అతడు గత 8. 15 తేదీల మధ్య మూడు రాత్రులు దొంగతనం చేశాడు. ఇతడు ఇల్లు సోదాచేసి విలువుగల ఉన్ని ప్యాంటులు, బెల్టులు, చొక్కాలు, నిల్వు పరిలను స్వాధీనపరచుకోబడినవి. వ్యవసాయ కార్యాలలో సీజనుకోసం తాను ఇక్కడకు వచ్చినట్లు అతడు చెబుతున్నాడు.

సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి వీరాస్వామి, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీయుతులు ఏ సుబ్బారావు, ఎస్. వెంకయ్యగారల్ విచారణతో దర్యాప్తు చేస్తున్నారు.

కోదాడ, రత్నవరం మంచినీటి పథకాలు

80 వేలు మంజూరు చేయవలెనని సమితి అభ్యర్థన

నల్లగొండ, జూలై 26— కోదాడ, రత్నవరం గ్రామాలలో మంచినీటి నరసరా పథకం అమలుజరపడానికి ప్రభుత్వం 80 వేల రూపాయలు మంజూరు చేయాలని అభ్యర్థిస్తూ కోదాడ పంచాయతీ సమితి తీర్మానించింది. కోదాడ పంచాయతీ సమితి సర్వసభ్య సమావేశం సమితి చైర్మన్ శ్రీ ఎం నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

నల్లగొండ జిల్లాపై తలపెట్టిన పర్మింటాడానికి వెయ్యి రూపాయలను మంజూరు చేస్తూ తీర్మానించారు.

ఏంగవరం, తమ్మరబండపాలెంలో పాత బావుల భవనాలు నిర్మించడానికి 21 వేల రూపాయలు మంజూరు చేశారు.

సమితి అధ్యక్షులు శ్రీ నాగేశ్వరరావు ప్రసంగిస్తూ, సాధారణ నిధులనుంచి నూటికి అయిదు వంతులు శ్రీశు, కళ్ళల వంతేమ కార్యక్రమాల అనులువరచడానికి ప్రభుత్వం అనుమతించినదని తెలిపారు.

ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్తు అధ్యక్షులు, జిల్లా అధికారుల హాజరయ్యారు.

జిల్లా కలెక్టర్ శ్రీ అల్లాయార్ ఖాన్ ప్రసంగిస్తూ తమ్మిది నెలలో గణనీయమైన అభివృద్ధి సాధించినందుకు అభినందించారు. 1962-63 సంవత్సరం కార్యక్రమాలను సమీక్షించి, ప్రస్తుత సంవత్సరపు లక్ష్యాలను సమితి ఆమోదించింది.

నరసాపురంలో రిక్షా డ్రైవర్ల సమ్మె

కొనసాగింపు

నరసాపురం, జూలై 26— ఈ నెల 7 వ తేదీన ప్రారంభమైన రిక్షా డ్రయివర్ల సమ్మె నరసాపురంలో ఇంకా కొనసాగుతున్నది. రిక్షా యజమానులకు డ్రయివర్లకు రోజువారి అద్దె గురించి యింకనంత ఒప్పందం కుదరలేదు. రిక్షా యజమానులు రిక్షా సామానులు ధరలు పెరుగుదలమూలంగా రోజువారి అద్దె 1 94 నయాపైసలు నుండి 1.50 నయాపైసలకు తగ్గించడానికి యిష్టపడట్టు తెలుస్తున్నది.

ఇది యిలా వుండగా కొందరు రిక్షా డ్రైయివర్లు యీనెల 19 వ తేదీ నుండి ఫ్యాక్టరీలకు రిక్షాలు నడుపుతుండగా యూ యస్‌లో కొందరు రిక్షాడ్రైవర్లు వారిని అడ్డుకున్నవి మూలంగా యింకనంత 44 మందిని పోలీసులు అరెస్టుచేసి, వారిపై కేసులు పెట్టినట్లు తెలుస్తున్నది.

ప్రయాణీకులు చాలా యిబ్బందులు పడుతున్నారు.

కొలిమిగుండ్ల హైస్కూల్ పరీక్షా ఫలితాలు

జిల్లా పరిషత్తు చైర్మన్ వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, జూలై 26— కర్నూలు జిల్లాలోని కొలిమిగుండ్ల పరిషత్తు హైస్కూలులో గత ఎస్. ఎస్ ఎల్ సి పరీక్షలకు హాజరైన విద్యార్థులందరూ తప్పిపోవడానికి కారణాలను తెలుసుకోవాలని, ఆ హైస్కూలు ప్రధానోపాధ్యాయుడు బాధ్యతా రహితంగా ప్రవర్తించాడని జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి ఆరోపించారు. ఇందుకు కారణాలుకూడా తెలుసుకోవటంలేదట జిల్లాలోని ప్రతి హైస్కూలును స్వయంగా పరిశీలించి, ఎక్కువమంది విద్యార్థులు ఉత్తీర్ణులు కావడానికి ఉపాధ్యాయులు బాధ్యతలను నిర్వర్తిస్తున్నారు.

తాడేపల్లిగూడెంలో వ్యాగన్ల కొరత

తాడేపల్లిగూడెం, జూలై 26—ఇక్కడ రైలు వ్యాగన్ల కొరత మూలంగా ప్రభుత్వం ప్రొక్యూర్ చేసిన బియ్యం నిల్వలు కూడా రవాణా చేయడానికి వీలులేక పోతున్నది. ప్రభుత్వం ఇంకా 35 వేల టన్నులబియ్యం రవాణా చేయవలసియున్నది.

దక్షిణ భారత హిందీ ప్రచారసభ ఆంధ్రశాఖ రజతోత్సవాల సందర్భంలో శ్రీ వాడాలారెడ్డిగారి హిందీసాహిత్య సేవకు శాలువ బహూకరించి పూలమాలను వేస్తున్న కేంద్ర మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి

40 వేలు విలువగల గంధపు చెక్కల స్వాధీనం

మైసూరు రాష్ట్రంలో నలుగురు అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మైసూరు, జూలై 26 — మైసూరు శ్రీగంధపు కార్ఖానాకు ప్రసిద్ధి శివమొగ్గా జిల్లాలో పోరుబోకు భూములను రైతులకు పట్టాలిస్తూ అందులోని శ్రీగంధపు చెట్లను నరికి వాటి చెక్కలను ప్రభుత్వం ఏకం చేయాలని ఆదేశించారు.

కాని పిరంతా తోడు దొంగలై గంధపు చెక్కలను పెద్దపెద్ద పొదలలోను నేలలోను బావులలోను దాచిపెట్టి బహు కొద్దిగా మాత్రం ప్రభుత్వానికి అప్పగించారట. వీళ్ళమీద అనుమానంపై సర్కారు జరిపించగా వలలై వేల రూపాయల ఖరీదుచేసే సరుకు చిక్కిందట.

ఈ సరకును వేరే రాష్ట్రానికు చేరవేయడానికి ప్రయత్నాలు జరుగుతూ వుండగా దొంగలు పట్టుబడ్డారు. సరుకుతో సహా నలుగురిని అరెస్టు చేశారని కూడా తెలుస్తున్నది.

హిందూపురంలో విద్యార్థులు సభ

హిందూపురం, జూలై 26—స్థానిక తహసీల్దారు శ్రీ బి హరినర్వోత్తమరావు నడవి పరమణ చేసిన సందర్భంలో ఇటీవల ఇక్కడ పెనుగొండ సబ్ కలెక్టరు శ్రీ యస్ వి. సుబ్రహ్మణ్యన్ అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ డి. వి. రామన్ స్వాగతం చెప్పారు.

తహసీల్దారుగా శ్రీ హరినర్వోత్తమరావు చేసిన గణనీయమైన సేవను, పరిపాలనా దక్షతను, కష్టసహిష్ణుతను శ్రీయుతులు డి వి రామన్, సుంకు రామనాథయ్య, కె నాగభూషణం గారలు ప్రస్తుతించారు.

పలు పుష్పగుచ్ఛాలు దండలతో వదలి విరమణ చేస్తున్న తహసీల్దారును తాలూకా ఫీసు సిబ్బంది సత్కరించారు

విందు అనంతరం తాలూకా గ్రామాధికారి బృందము తరపున చౌకూరు గ్రామాధికారి శ్రీ వి శ్రీనివాసమూర్తి శ్రీహరి నర్వోత్తమరావుకు పుష్పమాలాంకృతులు కావించారు. వారిపై నవల కవిశేఖర శ్రీకరణం కృష్ణరావు (బేటివాల్లి) రచించిన అభినందన పంచరత్నములను శ్రీ కె నాగభూషణరావు ఆలపించగా జదివారు. ఉచితరీతిని సమాధాన మిచ్చి శ్రీహరి నర్వోత్తమరావు తమ కృతజ్ఞతను ప్రకటించారు.

శ్రీ డి. వి. రామన్ వందనసమర్పణతో కార్యక్రమం ముగిసింది.

నిలకలూరిపేట సుతత్ర మైదానంలో ఇటీవల జరిగిన బహిరంగ సభలో స్పీకరు శ్రీ బి వి. సుబ్బారెడ్డి ప్రసంగిస్తున్న దృశ్యం

బస్సు ఛార్జీల హెచ్చింపు ప్రతిపాదన

ఉపసంహరించాలని ప్రభుత్వానికి కృష్ణా జిల్లా కాంగ్రెసు కార్యవర్గం విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) బందరు జూలై 26—

ప్రయాణీకులు భరించజాలని విధంగా వున్న బస్సు రేట్లను సవరించి హెచ్చింపు చేయాలనే తలంపును ఉపసంహరించుకొని, బస్సుస్టాండులలో ప్రయాణీకులకు కనీస సౌకర్యాలను కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ కృష్ణా జిల్లా కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించింది.

స్థానిక జిల్లా కాంగ్రెసు కార్యాలయ భవనం జరిగిన ఈ సమావేశానికి, జిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ మరుపిళ్ళ బట్టి అధ్యక్షత వహించారు.

సమావేశం ప్రారంభంలో డాక్టర్ రాజేంద్రప్రసాద్, శ్రీ పట్టాభి రామారావు, శ్రీ పింగళి వెంకయ్యగారల మృతికి సంతాపం తెలియజేస్తూ తీర్మానించారు.

జిల్లాకు సంబంధించి సక్రమంగా అంతరాయంలేదనీ, అందువల్ల కార్డుల ద్వారా పరిమితిని ఏర్పాటుచేసి, సక్రమ పంపిణీ జరిగే పట్టు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ వేరొక తీర్మానం చేశారు.

బస్సులను జాతీయం చేసినప్పటినుంచి సరైన అజమాయిషీ లేక, బస్సులను క్రమబద్ధంగా నడుపవలసిన పోలీసులు ప్రయాణీకులకు బాలిసన్ని బస్సులు లేనా యిబ్బందులు పడుతున్న దురదృష్టకర సంఘటనలను ప్రభుత్వం దృష్టికి తెచ్చారు.

ఈ విషయంలో వెంటనే తగు చర్యలు తీసుకోవాలనీ, ఇప్పటికే ప్రయాణీకులు భరించలేని విధంగా బస్సురేట్లు వుండడంవల్ల ప్రభుత్వం బస్సురేట్లను తగ్గించి హెచ్చింపును కొనసాగించడం తగదనీ, ఆ అభిప్రాయాన్ని ఉపసంహరించుకొనాలని తీర్మానంలో ప్రభుత్వాన్ని అభ్యర్థించారు.

ప్రయాణీకుల సౌకర్యార్థం, ముఖ్య కేంద్రాలలో మరుగుదొడ్లు, విశ్రాంతి మందిరాలు తదితర సౌకర్యాలు కలిగించాలనికూడా విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశానికి శాసనసభ్యులు శ్రీ చెన్నుపాటి రామకోటయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ తమ్మిబత్తుల లక్ష్మీనరసయ్య శ్రీ పిడ్డి రంగారావు, శ్రీ మండలి వెంకట కృష్ణారావు తదితర ప్రముఖులు హాజరయ్యారు.

ఆత్మహత్యకు ప్రయత్నించిన నిరుద్యోగి

మైసూరు పోలీసులచే అరెస్టు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మైసూరు జూలై 26—ఉద్యోగం దొరకక, తట్టుబాట్లు పోషించలేక రామనాథన్ అనే 38 సంవత్సరాలు వయసుగల ఒక మాజీ సర్వేయర్ తన భార్యను నలుగురు పిల్లలను పట్టలమందు యిచ్చి తాను కూడా తీసుకొన్నాడు.

అయితే, విధివశాత్తు, చిన్నపిల్ల లిద్దరు మరణించారట. పెద్ద పిల్లలు, భార్య, తాను ప్రమాద పరిస్థితిలో అస్పత్రిలో చేర్పబడి కోలుకొంటున్నారట.

ప్రస్తుతం పోలీసులు ఆశవిసై హత్య, హత్యా ప్రయత్నం, ఆత్మహత్యా ప్రయత్నం నేరాలపై కేసు దాఖలు చేశారు.

రామనాథన్ కేరళ వాస్తవ్యుడట. ఉద్యోగాన్వేషణకై పక్కనుండగా బెంగుళూరు వచ్చాడట. ఉద్యోగం దొరకక జీవితంపై విరక్తిపొంది భార్యతో సంప్రతించి ఈ దారుణానికి పూనుకొన్నాడట.

ఆకాశవాణి

ఆదివారం, జులై 28

(శక 1885 శ్రావణం 6)

విజయవాడ

857.1 మీ. (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం. 6-35 ప్రసార విశేషాలు. 6-40 ఆంగ్లమున వార్తలు. 6-45 భక్తిరంజని. 6-55 సూక్తి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు. 7-15 వేద విశేషం. 7-20 సంగీత శిక్షణ. 7-30 అమరవాణి: సంస్కృత కార్యక్రమం. 7-45 త్యాగరాజ కృతి సమామ్నాయం: ఎమ్. బాలమురళీ కృష్ణ 8-00 ఆంగ్లమున వార్తలు. 8-15 దేశభక్తి గేయాలు. 8 30 పాలవెల్లి: పిల్లల కార్యక్రమం మ॥ 12-30 అన్నదానం రామస్వామి: వయొలిన్, 1-00 రంగవల్లి (హైదరాబాద్ నుంచి రిలే). 1.50 తెలుగులో వార్తలు. 2-00 నాటకం (హైదరాబాద్ నుంచి రిలే) సా॥ 6-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు. 6-20 గ్రామస్థుల కార్యక్రమం 7-00 తెలుగులో వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7-30 వి. కె వరలక్ష్మి 8-00 ఉత్తర గోగ్రహణ: సంగీత రూపకరచన: వి. శివరామరావు. 9-00 ఆంగ్లమున వార్తలు. 9 30 విశ్వశు విశేషాలు. 9-45 లలిత సంగీతం: ఎ సీత ఎ సత్యవతి. 10 00 అన్నవరపు రామస్వామి: వయొలిన్. 10-30 ఆంగ్లంలో వార్తలు. 10-35 వాతావరణ సూచన. జన గణ మన: ప్రసార సమాప్తి.

హైదరాబాద్ ఎ

405.4 మీ. (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్. కార్యక్రమ వివరణ. 6-40 ఆంగ్లమున వార్తలు. 6-45 భక్తిరంజని. 6-55 మూక్తిముక్తావళి. 7-00 తెలుగులో వార్తలు 7-15 ప్రసూతాంకం. 7-20 సంగీత శిక్షణ 7-30 అమరవాణి (విజయవాడ నుంచి రిలే). 7.45 ఎస్ ఎస్ బాలముకుంద్: భజన్. 8-00 ఆంగ్లమున వార్తలు. 8-15 దేశభక్తి పాటలు: వి వి కవకర్గ బృందం. 8 30 ఎస్. ఎస్ బాలముకుంద్: భజన్. 9-30 కాదుగారిచి ఆడుదాంవరం: నాదస్వరం. 9-45 లలిత సంగీతం 1.10 సంగీత కచేరీ. మ॥ 12 30 సంతజగత్. 1-00 రంగవల్లి: పిల్లల కార్యక్రమం. 1-50 తెలుగులో వార్తలు. 2-30 బాలవినోదం: పిల్లల కార్యక్రమం. 3-00 రీక్షణ: నాటిక-రచన: ఎస్. శేషస్వామి సా॥ 5-00 స్థానిక ప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు. 6-20 అమరవాణి 7-00 తెలుగులో వార్తలు. 8-00 చిత్రగీతం. 8-30 ఢిల్లీనుంచి రిలే. 8-45 ఎస్. ఎస్ బాలముకుంద్: భజన్ 8-55 వేణి విశేషాలు. 9 00 ఆంగ్లమున వార్తలు 9 30 విషయ విశేషాలు (ఢిల్లీనుంచి రిలే). 9-4 హైదరాబాద్ బి వరకు. 10-30 ఆంగ్లమున వార్తలు. 10-35 వాతావరణ సూచన. జన గణ మన: ప్రసార సమాప్తి.

హైదరాబాద్ బి

89.42 మీ. (3,360 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వరకు. 8-00 హైదరాబాద్ ఎ వరకు. 8-30 ఎమ్. ఎస్ బాలసుబ్రహ్మణ్య శర్మ. మ॥ 12-30 హైదరాబాద్ ఎ వరకు. 2-10 డి కె. పట్టమ్మాళ్. సా॥ 6-00 హైదరాబాద్ ఎ వరకు 6-20 గ్రామస్థుల కార్యక్రమం. 7-00 తెలుగులో వార్తలు. 7-15 గ్రామస్థుల కార్యక్రమం. 7.30 వాద్యగోష్ఠి: సంగీత విద్యాలయం. 8-00 హైదరాబాద్ ఎ వరకు 9-30 హైదరాబాద్ ఎ వరకు. 9-45 వాద్య కదంబం. 10-00 సంగీతామృతం: ఎమ్ ఎస్ బాలసుబ్రహ్మణ్య శర్మ. 10-30 హైదరాబాద్ ఎ వరకు. 10-35 వాతావరణ సూచన. జన గణ మన: ప్రసార సమాప్తి

మద్రాస్ ఎ

416.7 మీ. (720 కిలోసై)

ఉ॥ 6-45 మంగళగానం. 7-30 చిత్రగానం. 8-00 మధురగీతం. 8-15 శ్రీమతి ఎస్ గోవిందరాజన్ ఎల్. వేదగిరి: వయొలిన్, కోయంబత్తూర్ ఎస్. రామస్వామి: మృదంగం. టి ఎస్ విశ్వాధ్రి అయ్యర్: మృదం. మ॥ 12 30 కీర్తనమాల. 1-00 హిందూస్తానీ సంగీతం. 1-30 గానమంజరి. 1-50 గీతమంజరి. 2-25 ఎస్. వెంకట్రమణ. 3 00 నాలు గిళ్ళ నాదిడి: నాటిక-రచన: రావి కొండలరావు. సా॥ 5-30 బి లీలావతి. 7.30 బి వి. రామన్, బి వి. లక్ష్మణన్. 8.00 బి లీలావతి 8-30 ఢిల్లీనుంచి రిలే. 8 45 రేడియో న్యూస్ రీల్. 9-00 బి వి. రామన్, బి. వి. లక్ష్మణన్. 9-45 సంగీతామృతం: అరియక్కుడి రామానుజ అయ్యంగార్, 10-30 వాతావరణ సూచన, జన గణ మన: ప్రసార సమాప్తి

మద్రాస్ బి

80.98 మీ. (4,920 కిలోసై)

ఉ॥ 6 40 ఆంగ్లంలో వార్తలు. 6-45 మద్రాస్ ఎ వరకు. 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత మంజరి. 7-30 వీణా యుగళం: కలసు విద్యార్థులు. 8-00 ఆంగ్లమున వార్తలు. 8 15 మద్రాస్ ఎ వరకు. మ॥ 10-45 అరవిమువు 1-00 వాద్య గోష్ఠి. 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 గీతమంజరి. 1-50 తెలుగులో వార్తలు. 2-00 మధురగీతం. సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం. 6-00 ఆంగ్లమున వార్తలు 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు (ఆంగ్లం). 6-35 శ్రోతలు కోరిన పాటలు. 7-00 తెలుగులో వార్తలు. 7-15 వాద్యగోష్ఠి. 8.55 నీటి విశేషాలు. 9 00 ఆంగ్లమున వార్తలు. 9-30 విషయ విశేషాలు. 9-45 పాశ్చాత్య సంగీతం 10-35 జన గణ మన: ప్రసార సమాప్తి.

ఉభయ గోదావరి వర్తక మహాసభ

రాజమండ్రిలో 28 వ తేదీన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి జూలై 26— తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల వర్తక మహాసభ 28 వ తేదీ ఆదివారం నాటికి వాయిదా పడిందని తూర్పు గోదావరి జిల్లా వాణిజ్య, పరిశ్రమ మండలుల సమన్వయ అధ్యక్షుడు శ్రీ దేవత రామమోహనరావు తెలియజేస్తున్నారు.

ఆదివారంనాడు ఇక్కడ "దేవత భవన్"లో జరిగే మహాసభలో వర్తకులెల్లరూ పాల్గొనవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

ది సర్కార్స్ పాలిటెక్నిక్

మచిలీపట్టణం (స్థాపితం: 1956)

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ టెక్నికల్ పరీక్షలలో, సివిల్ & మెకానికల్ ఇంజనీరింగ్ శాఖలలో, లోయర్ & హయ్యర్ గ్రేడ్ కోర్సులకు శ్రేష్ఠమైన శిక్షణ ఇవ్వబడుచున్నది. కనీసార్హత: ఎస్ ఎస్.ఎల్.సి ప్యాస్. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి కేంద్ర, రాష్ట్ర గవర్నమెంట్ ఇంజనీరింగ్ శాఖలలోను, హైకోర్టు, జిల్లా పరిషత్, పబ్లిక్ హెల్త్, రైల్వేస్, మైనర్ ఇరిగేషన్ తదితర డిపార్టుమెంట్లలోను రూ 100 లు పైగా జీతములగల వుద్యోగములు క్యూరుటీగా దొరకగలవు. గొప్ప విద్యార్థులు గలిగి అనుభవశాలురైన ఇంజనీర్లచే నడిపింపబడుచూ, రాష్ట్ర మంతటిలో హెచ్చు పరిజ్ఞానం, ఫస్ట్ క్లాసులు పొందుటకు వలసినంత సన్నద్ధత. ప్రాస్పెక్టస్ రు. 1/- ఎస్.బి. జ్ఞానప్రకాశం, M.E., A.M.I.E., ప్రిన్సిపాల్.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు శాఖ, నెల్లూరు.

టెండరు నోటీసు

పూవరి పెండింగ్ ఇరిగేషనువారి అపీసు పొగోడు నెల్లూరులో ఈ దిగువ కనుపరచిన పనులకు కె. టి. ఫారములో సీల్డు టెండర్లు పిలుస్తున్నాము

నెం.	పని పేరు	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	టెండరు దరావతు మొత్తము	టెండరు డాక్యుమెంట్లు కోట్ చేయుటకు ఆఖరు గడువు తేదీ	టెండరు తేదీ & గంటలు
1	కనుపూరుపల్లి వద్ద గుండ్లపతి వాగుకు అడ్డముగా చెక్కడం నిర్మించుట - రాపూరు తాలూకా-నెల్లూరు జిల్లా	10-00	5,000/-	6.8 63	17-8-63
2	ఉప్పు వాగుకు కరదాలపాడు గ్రామం వద్ద కొత్త చెక్కడం నిర్మించుట- వెంకటగిరి తాలూకా-నెల్లూరు జిల్లా	..	8,000/-	..	..
3	తోకమువద్ద విన్నెరుకు అడ్డముగా చెక్కడం నిర్మించుట-రాపూరు తాలూకా-నెల్లూరు జిల్లా	..	3,900/-	..	..
4	దొండ్ల ఏరుకు అడ్డముగా రామాపురంవద్ద కొత్త చెక్కడం నిర్మించుట- పొదలి తాలూకా	..	6,000/-	..	..
5	తోడేరుపల్లివద్ద ఏంకలవాగుకు అడ్డముగా కొత్త చెక్కడం నిర్మించుట- పొదలి తాలూకా నెల్లూరు జిల్లా	..	3,000/-	..	..
6	ఉమ్మరచెరువు కిటాపురము గండికోట చెక్కడం పునర్నిర్మించుట. కావలి తాలూకా నెల్లూరు జిల్లా	..	2,500/-	..	..
7	లోతువాగునుండి నిండమూరు పాతచెరువుకు కాలువ త్రవ్వుట-ఉదయగిరి తాలూకా నెల్లూరు జిల్లా	..	2,750/-	..	..
8.	వల్లూరు చెరువుకు నష్టయి ఛాలు త్రవ్వుట-సూళ్ళూరుపేట తాలూకా-నెల్లూరు జిల్లా	..	3 000/-	..	..
9	ఇనమూరు పాతచెరువును పునర్నిర్మించుట. ఆత్మకూరు తాలూకా-నెల్లూరు జిల్లా	.	3 900/-		
10	కాళ్ళూరువద్ద జల్లవాగుకు అడ్డముగా కొత్త చెరువును నిర్మించుట మరియు మేకేరు నుండి కాలువ త్రవ్వుట కలిగి తాలూకా, నెల్లూరు జిల్లా	..	2.750/-	..	..
11	పొన్నలూరు చెరువు నష్టయి ఛాలును పేట చేయుట కందుకూరు తాలూకా. నెల్లూరు జిల్లా	..	2.750/-	..	..
12.	పుల్లూరు పాతచెరువును పునర్నిర్మించుట. పుత్తూరు తాలూకా, చిత్తూరు జిల్లా	..	5 000/-	..	..
13	నాంజాంపేటవద్ద గాన్లేయ వద్ద అడ్డముగా ఆనకట్ట కట్టుట- పుంగనూరు తాలూకా-చిత్తూరు జిల్లా	..	4,500/-	..	..
14.	శీతచెరువుకు నష్టయిఛానల త్రవ్వుట- పుంగనూరు తాలూకా, చిత్తూరు జిల్లా	..	4 000/-	..	..
15.	పాపసాని, మాంబాని చెరువును పునర్నిర్మించుట. చంద్రగిరి తాలూకా చిత్తూరు జిల్లా	..	5.660/-	..	..
16.	పెద్దదాసరపల్లి చెరువు పునర్నిర్మించుట కడప జిల్లా	..	3.500/-	..	..

(సం.) జె. రాజారావు
సూపరింటెండింగు యింజనీరు.
నెల్లూరు సర్కిలు. పి డబ్లు. డి. నెల్లూరు

A.S. LTD.

సూపర్ ఫాస్ఫేటు

16-18%

అత్యధిక ఫలితములకు

వెల్లకణికల పంచదార, సల్ఫ్యూరిక్ యాసిడ్ యాసిటిక్ యాసిడ్, యాసిటిక్ ఎన్‌హైడ్రైడ్ ఇండస్ట్రియల్ ఆల్కహాల్

★



ది ఆంధ్రా షుగర్స్ లిమిటెడ్

వెంకటరాయపురం - తణుకు

ఆంధ్రప్రదేశ్

1963-64 లో కోళ్ల పెంపకం అభివృద్ధి

రాష్ట్రంలో మార్కెటింగ్ కేంద్రం స్థాపన

న్యూఢిల్లీ, జులై 26—

1963-64 వ సంవత్సరంలో దేశంలో 16 కోళ్ళ పెంపకం, కోడిగ్రుడ్ల మార్కెటింగ్ కేంద్రాలను నెలకొల్పాలని సంకల్పించారు.

ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, గుజరాత్, జమ్మూ కాశ్మీర్, కేరళ, మహారాష్ట్ర, మద్రాసు, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్‌లలో ఒక్కొక్క కేంద్రాన్ని, పంజాబ్, పశ్చిమ బెంగాల్‌లో రెండేసి కేంద్రాలను నెలకొల్పడం జరుగుతుంది.

బ్లాక్‌కు లక్ష రూపాయల వ్యయంతో తృతీయ ప్రణాళికలో 50 కోళ్ళ పెంపకం బ్లాక్స్‌ను ఏర్పాటు చేయాలని ఉద్దేశించారు. 1962-63 లో ఈ విధమైన ఏడు బ్లాక్స్‌ను ఏర్పాటు చేశారు.

ఎం. టెక్. పరీక్ష ఫలితాలు

వాల్తేరు, జులై 26—జూన్‌లో జరిగిన ఎం. టెక్ (కెమికల్ ఇంజనీరింగ్) డిగ్రీ పరీక్షలో ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థులు కృతార్థులయ్యారు.

జర్మన్ : 1503 04 05 06 07

మొదటితరగతి : 1503 04 05 06 07

రెండవ తరగతి : లేదు

మీవంటి ఉత్సాహవంతులైన యువకులకు

ఫిలిప్స్

సైకిల్ అవసరము



అందంగా ముద్దులొచ్చే ఫిలిప్స్ సైకిల్ మీవంటి నేటి ఉత్సాహవంతులైన యువకుల ఆవశ్యకతలకు అనుగుణ్యంగా నిర్మించబడినది. ఎంత చెడతొక్కినా తట్టుకొనేటట్టు అచ్చమైన టెంపర్ ఉక్కుతో తయారైంది. ప్రపంచమంతటా 70 యేళ్ల బట్టీ ప్రశస్తమైన ఫిలిప్స్ సైకిళ్లు టి. ఐ. సైకిల్స్ వారి అధునాతన ఫ్యాక్టరీలో నిర్మింపబడుతున్నాయి.

PHILLIPS ఫిలిప్స్

టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, అంబత్తూరు – మద్రాసు

JWT/TIC/PH-2054

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Kurla Venkateswara Rao,

ధరవరలు

బులియన్ మార్కెట్

విజయవాడ, జులై 26—

వెండి 1 కిలో గ్రాం	228-00
,, 10 గ్రాం	2-35

ధాన్యం

కొత్తవి	27-00

అక్కుళ్ళు బియ్యం 100 కే. జిలాకర 57-5

కొబ్బరికాయలు (1000)

విజయవాడలో కొత్తవి	210-00
పాతవి	228-00
రాజమండ్రిలో కొత్తవి	185-00
పాతవి	205-00
అమలాపురంలో కొత్తవి వెయ్యి	185-00
వండువి	205-00
పాలకొల్లులో కొత్తవి	195-00
పాతవి	215-00

బొంబాయి మార్కెట్

ఆముదం	186-00
వేరుశనగ	285-75
అవిసె గింజలు	88-56
పత్తి గింజలు	99-00

కృష్ణ నీటిమట్టం

విజయవాడ, జులై 26—విజయవాడలో కృష్ణానది నీటిమట్టం ఆనకట్ట వద్ద వేరు 10.3 అడుగులు వుంది.

50 లక్షల వ్యయంతో నెల్లూరులో మూలు మిల్లు

సాధ్యమైనంత త్వరలో నెలకొల్పడానికి పలువురు ప్రముఖులచే పథకం ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" విలేకరి) నెల్లూరు, జులై 26—

స్థానిక సహకార నూలు మిల్లు నిర్వహణకుగాను నిన్న ఇక్కడ సమావేశమయిన సహకార వాదులు ఒక పథకం రూపొందించారు.

నెల్లూరు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకులో జరిగిన సమావేశానికి చీరాల కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ అధ్యక్షుడు శ్రీ ప్రగడ కోటయ్య, ఆంధ్ర చేనేత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ టి. కోటివీరయ్య, శ్రీయుతులు కె. బసవరాజు, డి. బలరామరెడ్డి (నెల్లూరు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి అధ్యక్షుడు) టి. రామకృష్ణయ్య (చీఫ్ ప్రొమోటర్) ఆర్. ఎల్. రెడ్డి, టి. గోపాలకృష్ణయ్య ప్రభృతులు హాజరయ్యారు.

శ్రీ ఎం. కామేశ్వరకర్మ (కోఆపరేటివ్ డిప్యూటీ రిజిస్ట్రార్ నెల్లూరు, దక్షిణం) పథకం ముఖ్యోద్దేశాలను వివరించారు.

మిల్లు బైలాస్‌ను ఆమోదించారు. మిల్లును త్వరగా నమోదు చేయవలసిందిగా డిప్యూటీ రిజిస్ట్రార్‌ను అభ్యర్థించారు

నెల్లూరు జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకి అధ్యక్షుడు శ్రీ డి. బలరామరెడ్డి మాట్లాడుతూ బ్యాంకి తరపున విరాళం యివ్వడంలో తాను సంపూర్ణంగా సహకరిస్తానని హామీ యిచ్చారు.

ఈ పథకంకింద ఇక్కడ 12వేల కర్మాగారంతో 50 లక్షల రూపాయలతో నూలుమిల్లు నెలకొల్పుతారు ప్రాథమిక సహకార సంఘాలు. జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకి, ఇతర సహకార సంస్థలు, జిల్లాలోని వ్యక్తులు, ఆంధ్ర చేనేత సహకార సంఘం గుంతకల్లు తదితర కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్‌నుంచి పదిలక్షల రూపాయల వరకు వసూలు చేయవచ్చని ప్రోత్సాహకులు భావిస్తున్నారు.

ఇక్కడ కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్ ప్రారంభించడానికి రాష్ట్ర ప్రభుత్వం యిటీవల ఆమోదించిన విషయం తెలిసినదే.

ప్రభుత్వానికి అభ్యర్థన

మిల్లు నిర్మాణానికి, యంత్రాలకు అధిక వ్యయమవుతున్నందున, సహకార నూలు మిల్లుల మూలధనంలో పెట్టుబడి పెట్టడానికి ప్రభుత్వం ముందుకు రావాలని, ఆంధ్ర చేనేత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ టి. కోటివీరయ్య ఇక్కడ "ఆంధ్రజ్యోతి"యిచ్చారని అయన సూచించారు.

విలేకరితో మాట్లాడుతూ అన్నారు. సహకార నూలు మిల్లుల పథకం జయప్రదం కావడానికి మూలధనంలో 66 2/3 శాతం ప్రభుత్వం పెట్టబడి పెట్టాలని అయన అన్నారు.

యంత్రాల కొనుగోలుకు, నిర్వహణకు, రాష్ట్ర ఫైనాన్షియల్ కార్పొరేషన్, కోఆపరేటివ్ బ్యాంకి, షెడ్యూల్డ్ బ్యాంకి మంచి పొందే ఋణాలకు ప్రభుత్వం హామీ పడాలని అయన సూచించారు.

మద్య నిషేధ పరిశీలక బృందం

హైదరాబాద్‌లో శ్రీమతి మసూమా బేగంతో చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 26— ఇక్కడకు వచ్చిన మద్య నిషేధ పరిశీలక బృందం అధ్యక్షుడు, పట్నాలు 25 వ తేదీన అఖిల భారత మహిళా మహాసభ అధ్యక్షురాలు శ్రీమతి మసూమా బేగంను కలసుకొని మద్యనిషేధం అమలువరకడంలో మహిళల పాత్రపై చర్చించారు. మద్యనిషేధ దురలవాటును రూపుమాపడానికి శ్రీమతి మసూమా బేగం కొన్ని సూచనలు చేశారు.

స్థానిక న్యాయవాది సంఘం తరపున శ్రీ కె. వి. కృష్ణశర్మ పరిశీలక బృందాన్ని కలుసుకొని మద్యనిషేధ చట్టం పోలీసుల ద్వారాగాక ఇతరత్రా అమలుజరపబడాలని సూచించారు

ఈ బృందంవారు ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, వైద్య శాఖ డైరెక్టర్, డ్రగ్ కంట్రోలర్ మొదలైన అధికారులనుకూడా కలుసుకొని చర్చలు జరిపారు

శ్రీ ఎం. చెన్నారెడ్డి

హైదరాబాద్, జులై 26—ప్రణాళిక, పంచాయతీరాజ్ శాఖల మంత్రి డాక్టర్ ఎం. చెన్నారెడ్డి 29 వ తేదీన ఇక్కడనుంచి బయలుదేరి నిజామాబాద్ వెడతారు. అక్కడ జిల్లా పరిషత్ భవనాల ప్రారంభోత్సవంలో పాల్గొని బోధన్ వెడతారు. 30 వ తేదీకి రాజధానికి తిరిగి వస్తారు.

శ్రీ ముళ్లపూడి వెంకటరాయ మెమోరియల్ పాలిటెక్నిక్, తణుకు

ఎన్ ఎం వి. ఎం. పాలిటెక్నిక్, తణుకులో ఈ దిగువ పేర్కొన్న పదవులకు 1963-64 సంవత్సరానికి అక్షరాలు గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

పదవు సంఖ్య	పదవి పేరు	జీతం స్కేల్ మరియు డి. ఎ.	అవసరమయిన కనీస యోగ్యతలు
1.	మెకానికల్ ఇంజనీరింగ్ సెక్షన్ హెడ్ (ఒకపదవి)	600-10-1000 రు. 600+రు. 85 డి ఎ.	కనీసం రెండవ శ్రేణి బి.ఇ.లో విద్యాబోధన రంగంలో రెండు సంవత్సరాల అనుభవంతో, మొత్తం ఆరు సంవత్సరాల అనుభవంకు తక్కువ కాకుండా వుండాలి.
2.	డిమాన్‌స్ట్రేటర్స్ (మూడు పదవులు) 1. సివిల్ 2 ఎలెక్ట్రికల్ 3 మెకానికల్	160-10-300 రు. 160+రు. 40 డి ఎ.	ప్రథమ శ్రేణి డిప్లొమా లు. ఒక సంవత్సరం అనుభవం.
3.	వర్క్‌షాప్ ఇన్‌స్ట్రక్టర్ (ఒకపదవి) పొండ్రి	125-5-150-7½-180 రు. 125+రు. 38 డి ఎ.	మెట్రిక్యులేషన్‌తో ఐ. టి. ఐ. 3 సంవత్సరాల అనుభవం లేక 7 సంవత్సరాలు గుర్తించబడిన ఫ్యాక్టరీలోగాని, లేక పరంలోగాని అనుభవం.
4.	అన్‌స్కిల్డ్ వర్క్‌మెన్ (నాలుగు పదవులు) 1. కార్పెంటర్ 2. పేంటర్ 3 బ్లాక్ స్మిత్ 4 మెషిన్ స్ట్	60-80 రు. 60+రు 36 డి. ఎ.	డైరెక్టర్ జనరల్, సెటిల్‌మెంట్, ఆర్డ్ ఎంప్లాయిమెంట్, లేక గుర్తించబడిన ఇతర అథారిటీచే ప్రదానం చేయబడిన క్రాఫ్‌మన్‌షిప్ సర్టిఫికెట్, 3 సంవత్సరాల అనుభవం.

నోట్ : 1. దరఖాస్తులను ప్రిన్సిపాల్, ఎన్ ఎం. వి ఎం. పాలిటెక్నిక్, తణుకు, పశ్చిమగోదావరి జిల్లా వారికి పంపాలి. దరఖాస్తులు 15-8-63 తేదీ లోపు వారికి అందవలెను. 15-8-63 వ తేదీ పిదప అందిన ఏ దరఖాస్తును పరిశీలించడం జరగదు.

2. ప్రత్యేకార్హతలు గల అభ్యర్థులకు హెచ్చు ప్రారంభ వేతనం యివ్వవచ్చు.

3. అభ్యర్థులు తమ స్వంత ఖర్చుతో పిలవబడినప్పుడు స్టాఫ్ సెలెక్షన్ కమిటీ ముందు, తమ అర్హతలు, అనుభవం, మున్నగు వాటికి సంబంధించిన పత్రాలతో హాజరు కావలెను.

ప్రిన్సిపాల్.

క్రికెట్

వెస్టు ఇండీస్ జట్టుచే 5 వికెట్ల నష్టానికి 294 పరుగులు

—నాలుగవ టెస్టులో సోబర్స్ సెంచరీ

పీర్స్, జులై 26—

ఇంగ్లండ్, వెస్టు ఇండీస్‌ల మధ్య నిన్న ఇక్కడ ప్రారంభమైన నాలుగవ క్రికెట్ టెస్టు పోటీలో ఆట ముగిసేసరికి వెస్టు ఇండీస్ జట్టు అయిదు వికెట్ల నష్టానికి 294 పరుగులు చేసింది.

కన్సర్వేటివ్ బోర్డు ఆటలో వెస్టుఇండీస్ స్కోరును 71 నుంచి 214 పరుగులకు తీసుకొని వెళ్ళారు. నాలుగవ వికెట్ జంటగా వారిరువురూ ప్రతిభావంతంగా ఆడి 143 పరుగులు చేశారు. వెస్టుఇండీస్ జట్టు తమ మొదటి నాలుగు వికెట్లు 71 పరుగులకే కోల్పోయారు.

ఇంగ్లండ్‌తో వెస్టుపోటీలలో సోబర్స్ తన్న ప్రప్రథమంగా సెంచరీ సాధించాడు. ఆయన నిన్నటి పోటీలో 102 పరుగులు చేశారు. ఆయన మొత్తం 4 గంటల 10 నిమిషాలు బ్యాట్ చేసి 15 బౌండరీలతో సహా 102 పరుగులు చేశారు.

ఆట ప్రారంభం కావడానికి అరగంట ముందుగానే స్టేడియంకు 10 వేల మంది ప్రేక్షకులు హాజరైనారు.

వెస్టుఇండీస్ కెప్టెన్ ఫ్రాంక్ వోరెల్ టాస్ గెలుచుకొన్నారు. ఇంతకుముందు జరిగిన మూడు టెస్టులలో రెండుసార్లు ఫ్రాంక్ వోరెల్‌కే టాస్ దక్కింది.

హంట్, మక్‌మోరిస్ బ్యాటింగ్ ప్రారంభించి మొదటి 15 నిమిషాలలోనే 22 పరుగులు చేశారు. ట్రూమన్, షాకెల్టన్ బౌలింగ్‌లలో హంట్ బౌండరీలుసాధించాడు

ట్రూమన్ బౌలింగ్‌లో హంట్ బౌండరీ చేయడంతో ఈ టెస్టు పోటీలలో వెయ్యి పరుగులు చేసిన ఘనత వెస్టు ఇండీస్‌లో వోరెల్‌కే దక్కింది. ఆయన టెస్టు పోటీలలో మొత్తం రెండువేల పరుగులుచేశారు

డెక్స్టర్ మొత్తం నాలుగు ఓవర్లు మాత్రమే బౌల్ చేశారు.

భోజన విరామసమయానికి వెస్టుఇండీస్ జట్టు మూడు వికెట్ల నష్టానికి 95 పరుగులు మాత్రమే చేసింది.

నాలుగవ వికెట్ జంట 57 నిమిషాలలో 50 పరుగులు చేశారు.

స్కోర్ వివరాలు : హంట్ 22, మక్‌మోరిస్ 11, కన్సాయ్ 92, బుకర్ 23 సోబర్స్ 102, సోలోమన్ (బ్యాటింగ్) 39 మూరే (బ్యాటింగ్) 0, ఎక్స్‌ట్రాలు 5, మొత్తం (అయిదు వికెట్లకు) 294 పరుగులు.

వికెట్ల పతనం : 1-29, 2-42, 3-71, 4-214, 5-297.

బౌలింగ్ వివరాలు ; ట్రూమన్ 29-7-74-1. షాకెల్టన్ 38-9-79-1. డెక్స్టర్ 28-4-68-1, అట్కిన్స్ 16-1-51-0 లాక్ 11-4-17-2.

టెన్నిస్ :

నికోటిక్‌పై జైదీప్ ముఖర్జీ విజయం

మొంట్రూ (స్విట్జర్లాండ్) జులై 26—అంతర్జాతీయ టెన్నిస్ పోటీలలో మొన్న ఇక్కడ ఇండియాకు చెందిన జైదీప్ ముఖర్జీ పురుషుల సింగిల్స్ పోటీలో యుగోస్లావియా ఆటగాడు నికోటిక్‌ను 3-6, 6-0 6-1 తేడాతో ఓడించాడు.

మరి ఇద్దరు భారతీయ ఆటగాళ్ళు గుప్తా నయార్‌లు ఓడిపోయారు.

వచ్చే జనవరిలో ఎం. సి. సి. జట్టు ఇండియా పర్యటన

శ్రీ ఎం. ఎ. చిదంబరం వివరణ

బొంబాయి, జులై 26—

వచ్చే జనవరిలో ఎం. సి. సి. జట్టు ఇండియా పర్యటన అధికార హోదాలో జరగవచ్చునని ఇక రెండు మాసాలపాటు జరుగుతుందని ఇండియా క్రికెట్ కంట్రోల్ బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎం. ఎ. చిదంబరం నిన్న ఇక్కడ చెప్పారు.

ఇంపీరియల్ క్రికెట్ సమావేశానికి హాజరై లండన్‌నుంచి తిరిగివచ్చిన తర్వాత ఇక్కడ ప్రసంగిస్తూ ఎం. సి. సి. జట్టు పర్యటన అధికార పర్యటన కావచ్చునని, అగ్రశ్రేణి ఆటగాళ్ళను పంపవలసిందిగా ఇండియా కోరిందని, దానికి వారు ఆమోదించగలరని తాము ఆశిస్తున్నామని అయన అన్నారు. ఈ పర్యటన తుది వివరాలను ఆగస్టు 11 వ తేదీన శ్రీ నగర్‌లో జరగనున్న వర్కింగ్ కమిటీ సమావేశానికి శ్రీ చిన్నస్వామి నివేదించగలరని అయన అన్నారు.

ఎం. సి. సి. జట్టు ఇండియాలో అయిదు రోజులు జరిగే అయిదు టెస్టు పోటీలలోను తక్కు లేక ఏడు సాధారణపోటీలలో పాల్గొనగలదని అయన అన్నారు.

ఆస్ట్రేలియా జట్టు పర్యటన

ఇంగ్లండ్‌లో పర్యటన ముగించుకొని స్వదేశం వెళ్ళబోయేముందు ఆస్ట్రేలియాజట్టు ఇండియాలో పర్యటిస్తుందని శ్రీ చిదంబరం వెల్లడించారు.

1965-66 లో వెస్టు ఇండీస్ ఇండియా పర్యటన

1965-66 లో ఇండియాలో పర్యటించడానికి వెస్టు ఇండీస్ జట్టు అంగీకరించినదని అయన అన్నారు. వీరు ఇండియాలో రెండు మాసాలపాటు పర్యటించగలరని, ఆ పర్యటన వివరాలను తర్వాత రూపొందించడం జరుగుతుందని శ్రీ చిదంబరం చెప్పారు.

ఎం. సి. సి జట్టు అయిదు మండలాల జట్టులతో సాధారణ పోటీలలో పాల్గొంటుందని జాతీయ రక్షణనిధి కోసం ఒక పోటీ, అవకాశం వున్న పక్షంలో కంబైన్డ్ విశ్వవిద్యాలయాల జట్టుతో ఒక పోటీ ఏర్పాటు చేయగలమని శ్రీ చిదంబరం వివరించారు.

పోస్టరీ, మోసం నేరాలగురించి దర్యాప్తు జరిపేవరకు వైదాపేట సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుకు చెందిన ఒక మాజీ గుమాస్తా సమేతంగా ముగ్గురిని అరెస్టు చేసినట్టు మద్రాసు వార్త.

శుభవార్త



విజయవాడలోని గృహిణులకు ఆహ్లాదకరంగా వంటచేయడానికై

కాల్ గ్యాస్

ఇప్పుడు దొరుకుతుంది.

కాల్‌గ్యాస్ వంటపనిని ఆహ్లాదకరం చేస్తుంది—మరియు వంటగదిలోనికి మసి, పొగ రానివ్వదు. కాల్‌గ్యాస్‌ను వాడటం తేలిక. క్షణంలోవెలుగుతుంది. వేడిని కేంద్రీకరిస్తూ వంట కాలాన్ని తగ్గిస్తుంది. అది గంటలతరబడి మండనవసరం లేనందువల్ల చాల పొదుపుతో కూడినది....కాల్‌గ్యాస్ స్వచ్ఛమైనది. మీ వంటగదిని పరిశుభ్రంగా, స్వచ్ఛంగా వుంచడానికి తోడ్పడుతుంది. పాత్రలకు మసి బారదు.... వాటిని తోమడంలో ఏమాత్రం కష్టం కలుగదు.

కాల్‌గ్యాస్ సురక్షితమైనది. కారడం, వాడటంలో పొరబాటు జరగకుండా "స్పెషల్ సేఫ్టీ హ్యాట్స్"తో కూడిన స్టీల్‌సిలెండర్లలో కాల్‌గ్యాస్ మీకుచేరుతుంది. పూర్తిగా, సురక్షితంగా, మీరు వంట చేసుకోవచ్చని దీనిఅర్థం.

ఇంటివద్ద డెలివరీ యిచ్చే ఏర్పాట్లుకలవు. మీ ఆర్డర్లను వెంటనే యివ్వండి.

CALGAS

కాల్టెక్స్ ఉత్పత్తి

సోల్ డిస్ట్రిబ్యూటర్ :

ఈస్ట్ కోస్ట్ గ్యాస్ కంపెనీ

విశాఖపట్నం

విజయవాడకు ఏజెంట్లు :

విజయవాడ గ్యాస్ కంపెనీ,

ప్రకాశం రోడ్డు, గవర్నర్‌పేట సెంటర్, విజయవాడ - 2.

గ్రామ్స్ : "BAUXITE" ఫోన్ : 2411

బ్రాంచి ఆఫీసు : పార్కురోడ్, విజయవాడ – 1.

ఫోన్ : 1030.

CAL.GAS.G. 1/63